విలేకరులు కావలెను
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV THE VOICE OF TELANGANA
ఎడిటర్ జెరిపోతుల సంపత్ 9912758107

సంపుటి: 16 | సంచిక : 104 | మంగళవారం 11. 8. 2026 | ఎడిటర్: జెరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## పేపర్ లీక్‌పై విద్యార్థుల పట్టు

- జార్ఖండ్‌లో 15 రోజులుగా కొనసాగుతున్న నిరాహార దీక్ష
- ప్రభుత్వంతో రెండో దఫా చర్చలు.. సానుకూల స్పందన
- 14వ జేపీఎస్‌సీ ప్రిలిమినరీ పరీక్ష రద్దుకు డిమాండ్



2

## హనీట్రాప్‌లో వింగ్ కమాండర్!

- పాక్ మహిళ వలలో చిక్కి కీలక సమాచారం చేరవేసినట్లు ఆరోపణ
- సైనిక కదలికల వివరాలు, ఫొటోలు డిజిటల్‌గా పంపినట్లు అనుమానం
- సహోద్యోగి ఫోన్‌లో స్పైవేర్ అమర్చినట్లు దర్యాప్తులో వెల్లడి
- అదుపులోకి తీసుకున్న ఢిల్లీ పోలీసులు



2

## మహిళా బిల్లుపై మాటల మంటలు

- కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు రాహుల్ గాంధీ కౌంటర్
- మూడేళ్లుగా అమలెందుకు లేదన్న రాహుల్
- పునర్విభజనతో ముడిపెట్టడంపై కాంగ్రెస్ నేత ప్రశ్న





# రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి

## ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

- కృష్ణా తీరంలో మహా వరుణ యాగం.
- ప్రజలు సంతోషంగా ఉండాలి
- కృష్ణా తీరంలో మహా వరుణ యాగం
- సీఎం దంపతుల చేతుల మీదుగా పూర్ణాహుతి
- యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి
- ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో
- భారతీయ సంస్కృతిలో వర్షాలు కురవాలని యాగాలు, యజ్ఞాలు, పూజలు
- ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో ఈసారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం
- రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి. కృష్ణా గోదావరి నదులు నిండుగా ప్రవహించాలి.



# తెలంగాణలో మరో భారీ కుంభకోణం

- కేంద్రమంత్రి నిర్మల సీతారామన్‌కు కేటీఆర్ లేఖ
- పీఎం ఏక్తా (యూనిటీ) మాల్ నిర్మాణ టెండర్లలో భారీ ఆర్థిక అక్రమాలు
- తక్షణమే ఈ టెండర్‌ను రద్దు చేసి స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలి
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్
- పీఎం ఏక్తా మాల్ పేరును ఒక కవచంగా వాడుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకత లేదు
- తక్షణమే ఈ టెండర్ను రద్దు చేయాలని, తదుపరి కేంద్ర నిధుల విడుదలను నిలిపివేయాలి

హైదరాబాద్ తెలంగాణ వాణి)
హైదరాబాద్ లోని రాయదుర్గంలో ప్రతిపాదించిన పీఎం ఏక్తా (యూనిటీ) మాల్ నిర్మాణ టెండర్లలో భారీ ఆర్థిక అక్రమాలు జరిగాయని, తక్షణమే ఈ టెండర్‌ను రద్దు చేసి స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామనకు ఆయన లేఖ రాశారు. కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని వ్యయ శాఖ ద్వారా దాదాపు రూ.202 కోట్ల ఆర్థిక సాయం పొందుతున్న ఈ ప్రాజెక్ట్, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగానికి పాల్పడుతోందని, ప్రైవేట్ డెవలపర్లకు భారీగా లబ్ధి చేకూర్చేలా నిబంధనలను రూపొందించిందని కేటీఆర్ లేఖలో ఆరోపించారు.
రాయదుర్గంలోని అత్యంత ఖరీదైన 6.30 ఎకరాల ప్రభుత్వ భూమిలో (భూమి విలువ మినహాయించి) సుమారు రూ.2,059.81 కోట్ల వ్యయంతో, 27 లక్షల చదరపు అడుగుల నిర్మిత ప్రాంతంతో ఈ ప్రాజెక్ట్ తలపెట్టారు. ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వ వాటా కేవలం 9 లక్షల చదరపు అడుగులు కాగా, ప్రైవేట్ డెవలపర్‌కు ఏకంగా 18 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం కట్టబెట్టారని కేటీఆర్ పేర్కొన్నారు. అంటే



విలువైన ప్రభుత్వ భూమి, ప్రజాధనాన్ని కేటాయిస్తూనే.. ప్రభుత్వానికి కేటాయించిన స్థలం కంటే రెండింతల స్థలాన్ని బిల్డరు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. వంశీరామ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ నేతృత్వంలో, అపర్ణ ఇన్‌ఫ్రా హౌసింగ్‌తో కూడిన కన్సార్టియం ఈ టెండర్‌ను దక్కించుకుందని తెలిపారు. స్పెషల్ అసిస్టెంట్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్' స్కిమ్ కింద కేంద్రం ఇచ్చే రూ.200 కోట్ల వడ్డీ లేని రుణాన్ని 'తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొ రేషన్' ద్వారా బ్యాక్ టు బ్యాక్ విధానంలో నిబంధనలకు విరు ద్ధంగా ప్రైవేట్ బిల్డరక్కు మళ్లించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.



## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో గందరగోళం

- గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని పొంగులేటి వ్యాఖ్యలు
- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి పేదలకు అందిస్తున్నాం
- అయితే పొంగులేటి ప్రసంగిస్తున్న సమయంలో అడ్డుకున్న కౌశిక్‌రెడ్డి
- తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందంటూ కౌశిక్ రెడ్డి వ్యాఖ్యా
- సభా ప్రాంగణంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలు 'కౌశిక్ ఖబడ్దార్' అంటూ నినాదాలు
- బీఆర్ఎస్ కార్యకర్తలు 'కౌశిక్ జిందాబాద్' అంటూ ప్రతిగా నినాదాలు
- ఇరువర్గాలు పోటాపోటీగా నినాదాలు చేస్తూ సభా వేదిక వైపు వెళ్లేందుకు ప్రయత్నం
- పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు జోక్యం
- మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేత

## వరంగల్‌లో ఉద్యమాన్ని 'పెద్ది' ఒంటిచేత్తో నడిపించారు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ఒంటిచేత్తో నడిపిన నాయకుడు
- ప్రజల్లో సుదర్శన్‌రెడ్డి పట్ల ఉన్న గౌరవం.. ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నవారి సంఖ్యను చూస్తే తెలుస్తోంది
- వరంగల్ జిల్లా నర్సంపేటలో నిర్వహించిన పెద్ది సుదర్శన్ సంస్మరణ సభ
- ఆయన్ను బతికించుకునేందుకు ఎంత ప్రయత్నం చేయాలో అంతా చేశాం.
- ఎవరైనా ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదు.. ఎలా బతికామన్నదే ముఖ్యం.
- ఎమ్మెల్యేగా ఒక్కసారి గెలిచినా.. జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయేలా ఆయన పనిచేశారు.
- నర్సంపేటలో నిర్మించే మెడికల్ కాలేజీకి పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరు పెడతాం
- ఆయన కుటుంబాన్ని కాపాడుకునే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుంది'

## ట్రైబ్యునళ్ల సంస్కరణల బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- ఎలాంటి చర్చ లేకుండానే ఈ బిల్లు మూజువాణి ఓటుతో ఆమోదం
- బిల్లును సభలో ప్రవేశ పెట్టిన కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్
- ట్రైబ్యునళ్ల నియామకాల్లో పారదర్శకత, స్వతంత్రత, ఏకరూపత
- ఈ బిల్లు చట్టంగా మారితే దేశంలో "నేషనల్ ట్రైబ్యునల్స్ కమిషన్" ఏర్పాటవుతుంది.
- సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బిల్లు తీసుకువచ్చినట్లు కేంద్రం వెల్లడి







## వెల్ఫేర్ సంస్థ కార్యాలయాల్లో ఈడీ సోదాలు

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లోని వెల్ఫేర్ బిల్డింగ్స్ అండ్ ఎస్టేట్స్ సంస్థకు చెందిన 5 ఆఫీసుల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. హైద రాబాద్, విశాఖలో జరిపిన సోదాల్లో రూ.1.01 కోట్ల నగదు, 6 లగ్జరీ కార్లు, 182 బ్యాంక్ అకౌ ంట్లు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. స్థిరాస్తి ముసుగులో ఈ సంస్థ రూ.2వేల కోట్ల అక్రమాలకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ప్లాట్ల పేరిట ఈ సంస్థ డైరెక్టర్లు విజయ్‌ప్రసాద్, రామకృష్ణ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి మోసగించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. సీబీఐ, ఈవోడబ్ల్యూ, ఎస్ఎఫ్ఐఓ ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చేపట్టామని, సంస్థ డైరెక్టర్లపై నిఘా పెట్టినట్లు ఈడీ అధికారులు తెలిపారు.

## రైతులు ఆందోళనలో ఉన్నారు..
# కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయండి

- ఉత్తమ్‌కు మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ
- రిజర్వాయర్లను నీటితో నింపి సుమారు 4లక్షల ఎకరాల ఆయకట్టు సాగునీరందించాలి
- రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నింపక పోవడం వల్ల పంటల సాగు ముందుకు పోక రైతులు తీవ్ర ఆందోళన
- మిడ్ మానేరు రిజర్వాయర్ పూర్తి నీటి సామర్థ్యం 27 టీఎంసీలలో
- ప్రస్తుతం సుమారు 22 టీఎంసీల నీటి లభ్యత ఉంది
- సాగు ప్రయోజనాలు తీర్చడానికి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా నీటి పంపింగ్ చేపట్టాలి



హైదరాబాద్ తెలంగాణ వాణి)
కాళేశ్వరం ప్రాజెక్టు మోటార్లను వెంటనే ఆన్ చేసి, ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను నీటితో నింపి సుమారు 4లక్షల ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మిడ్ మానేరు నుండి మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉన్నందున రాజకీయాలకు అతీతంగా తక్షణమే నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. రిజర్వాయర్లలో నీటిని సకాలంలో నింపక పోవడం వల్ల పంటల సాగు ముందుకు పోక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వలన వచ్చే వరదను తద్వారా ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టి సకాలంలో కాళేశ్వరం ప్రారంభించాలన్నారు.



## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకోం

- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు
- సల్కమ్ చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా చర్యలు తీసుకోలేదని ఆరోపణ
- కోర్టులను కూడా అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.
- న్యాయస్థానాల ఆదేశాలున్నా చర్యలు తీసుకోవడం లేదు
- "ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసినా చూస్తూ ఊరుకోం.
- క్యూర్‌పై ఆగస్ట్ 15 తర్వాత భాజపా ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహిస్తాం

## స్వర్గీయ శివశంకర్ సేవలు చిరస్మరణీయం: ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**



మున్నూరుకాపు ముద్దు బిడ్డ, బీసీల ఆరాధ్య నాయకులు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ పుంజాల శివశంకర్ 97వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు. శివశంకర్ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలకోర్చి ఇష్టంగా చదువు కొనసాగించి న్యాయవాదిగా గొప్ప పేరు గడించారని, కేంద్ర మంత్రిగా దేశానికి విశేష సేవలందించారని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర కీర్తించారు. న్యాయకో విదులుగా,న్యాయ,విదేశీ వ్యవహారాలు,మానవ వనరుల అభివృద్ధి శాఖల మంత్రిగా,ఆర్థిక సంఘం ఛైర్మన్ గా,కేరళ,సిక్కిం రాష్ట్రాల గవర్నర్లుగా పేద వర్గాల వారికి,దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయ మన్నారు.ఇటు రాష్ట్రంలో,అటు జాతీయ స్థాయిలో బీసీలకు రిజర్వేషన్లు సాధించి పెట్టిన మహనీయులు శివశంకర్ అని ఎంపీ రవిచంద్ర శ్లాఘించారు.పేదల హక్కుల సాధనకు, సామాజిక న్యాయం కోసం అనన్య సామాన్యమైన సేవలందించిన ఆయన ఆత్మకథ "అదొక్కటే ముగింపు"చదివి స్ఫూర్తిపొంది జీవితంలో ఉన్నతంగా ఎదగాల్సిందిగా విద్యార్థులు,యువతకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

## ఎల్బీనగర్‌లో గంజాయి దందా.. ముగ్గురు అరెస్ట్!



చైతన్యపురి: అక్రమంగా ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎల్బీనగర్ ఇన్‌స్పెక్టర్ కే. వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బస్తర్ జిల్లా కూకనర్‌కు చెందిన సునీత నాగ్, పొజ్జ దర్దో నిందితులుగా ఉన్నారు. సునీత మల్కన్‌గిరి జిల్లా పూలపల్లి ప్రాంతానికి చెందిన లఖన్ వద్ద కిలో గంజాయిని రూ.3,500 చొప్పున కొనుగోలు చేసింది. అనంతరం పొజ్జ దర్దోతో కలిసి సుక్మా జిల్లా నుంచి ఆటోలో భద్రాచలానికి చేరుకుని, అక్కడి నుంచి బస్సులో హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌కు వచ్చారు.ఎల్బీనగర్ రింగ్ రోడ్డులోని సిల్వర్ ప్లేట్ హోటల్ సమీపంలో నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన మంచాల రాజేష్‌కు కిలో గంజాయిని రూ.14,000 చొప్పున విక్రయిస్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి మొత్తం 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

## కాంగ్రెస్‌ను అస్థిర పరిచే కుట్ర.. కార్పొరేటర్లు అంతా మా వెంటే



మంచిర్యాల టౌన్ : మంచిర్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను అస్థిర పరిచేందుకు కుట్రలు పన్నుతున్నారని, కార్పొరేటర్లంతా తన వెనకే ఉన్నారని, బీజేపీ, బీఆర్ఎస్ అబద్ధాలు మానుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. సోమవారం తన నివాసంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలైలో నిరుద్యోగులకు 7,437 పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేశారు. జిల్లాకు చెందిన యువత పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు ప్రక్రియ కోసం రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ నాగార్జున సలహాలతో ఈ నెల 16వ తేదీ వరకు ఫామ్ పూర్తి చేసుకోవాలని సూచించారు. పట్టణంలోని వెంకటేశ్వర్లు థియేటర్ చౌరస్తాలోని టీటీడీ మండపంలో ఆగస్టు 20వ తేదీ స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి రోజు నుంచి కొక్కిరాల రఘుపతి రావు గారి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభిస్తామన్నారు. పుస్తకాలతో పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం సదుపాయం కల్పిస్తామన్నారు. రెండు నెలల పాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. కాలేజీ రోడ్డులోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ (ఇస్కాన్ సంస్థ) ఆధ్వర్యంలో సెంట్రలైజ్డ్ కిచెన్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ కార్పొరేటర్లు తనను విడిచి వెళ్తారని ప్రచారంలో వాస్తవం లేదన్నారు. పార్టీలో విభేదాలు ఉన్నట్లు ప్రజల్లో అపోహ సృష్టించాలనుకునే బీఆర్ఎస్, బీజేపీ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రేపటి నుంచి మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు తాగునీరు సరఫరా జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పెంట రజిత, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పునర్వ్య వస్థీకరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

**కరీంనగర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**




ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ(రా×=) ప్రక్రియలో భాగంగా పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చిత్రా మిశ్రా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని చొప్పదండి కరీంనగర్ మానకొండూర్ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఉన్న కొన్ని పోలింగ్ స్టేషన్ల లొకేషన్లలో అవసరమైన మార్పులు, పోలింగ్ కేంద్రాల గదుల మార్పు, రెండు పోలింగ్ స్టేషన్లను ఒకే కేంద్రం పరిధిలోకి తీసుకు రావడం వంటి వివిధ అంశాలను రాజకీయ ప్రతినిధుల సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల సౌలభ్యం దృష్ట్యా పోలింగ్ స్టేషన్ల పునర్వ్యవస్థీకరణ సాధారణ ప్రక్రియ అని తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో 1200 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నట్లయితే ఆ ఓటర్లను మరో పోలింగ్ స్టేషన్ పరిధిలో చేరుస్తామని తెలిపారు. అలాగే సౌకర్యాలు లేని శిథిలావస్థలో ఉన్న పోలింగ్ స్టేషన్లను మరోచోటికి మార్చడం, ఓటర్ల సంఖ్య తక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాలను మరో స్టేషన్లో కలపడం వంటి వాటికి ప్రతిపాదనను సిద్ధం చేసినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల పరిశీలన అనంతరం తదుపరి నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సందేహాల నివృత్తి కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తగు సూచనలు చేశామని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై రాజకీయ పార్టీల ప్రతినిధులను కలెక్టర్ విచారించగా అంతా సజావుగానే సాగినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో జల కుమారి, బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన చారి, ఎంఐఎం పార్టీ ప్రతినిధి సయ్యద్ ఇబ్రహీం, టిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సాతినేని శ్రీనివాస్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలి : కలెక్టర్ చిత్రా మిశ్రా

**రైతులు పంట మార్పిడి చేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలి**

**కరీంనగర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**



ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా నేపథ్యంలో, రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నీరు ఎక్కువగా అవసరమయ్యే వరి సాగు కు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని తెలిపారు.ఈ దిశగా వ్యవ సాయ అధికారులు రైతుల కు తగిన సలహాలు,సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్ట ర్ ఆదేశించారు.జిల్లాలో సుమారు 3 లక్షల 44 ఎకరాల సాగు విస్తీర్ణం ఉందని,అన్ని పంటలూ కలిపి ఇప్పటివరకు 2 లక్షల 86 వేల ఎకరాల్లో సాగు ప్రారంభమైందని తెలిపారు. ఇందులో కేవలం వరి మాత్రమే 2 లక్షల 21 వేల ఎకరాల్లో నాట్లు వేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిగతా సాగు భూముల్లో ఎట్టి పరిస్థి తుల్లోనూ వరి పంట సాగు చేయవద్దని కోరారు.ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం మరింత తగ్గే అవకాశం ఉందని, ఇప్పటికీ భూగర్భ జలాలు ఆశాజనకంగా లేవని, చెరువులు కుంటల్లో నీరు అంతంత మాత్రమే ఉండ డం వల్ల వరి సాగు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు.అందువల్ల వరికి బదులుగా పప్పు దినుసులు,నూనె గింజలు, తృణ ధాన్యాలు వంటివి సాగు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీటిని పండించ వచ్చని,వీటికి మార్కెట్లో డిమాండ్ తో పాటు ధర కూడా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగు కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.గత ఏడాది కొను గోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొత్తం మొక్కజొన్న పంట ను రైతుల నుండి ప్రభుత్వం విజయవంతంగా కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ పంటల కు అవసరమైన వాతావర ణ పరిస్థితులు,విత్తనాల నిల్వ,నేల రకం తదితర సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని వ్యవసా య అధికారులను ఆదేశించారు.గ్రామసభలు,రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఆవశ్యకతను రైతులకు వివరించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులకు అన్ని విధాల వ్యవసాయ అధికారులు సహకరిస్తారని తెలిపారు.వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించాలని ఆదే శించారు.

## రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి



దేవీదేవతలను వేడుకుంటూ ప్రభుత్వం నిర్వహించిన మహా వరుణయాగం వేదపండితుల మంత్రోచ్చారణలు, వైదిక క్రతువుల మధ్య శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో సంపూర్ణమైంది. నాగార్జునసాగర్‌లోని విజయ్ విహారం వద్ద కృష్ణా నది ఒడ్డున నిర్వహించిన ఈ పవిత్ర వరుణ యాగంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని రుత్వికుల మార్గదర్శకత్వంలో యాగక్రతువులను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులతో 11 హోమగుండాలతో వరుణదేవుని అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తూ వైదిక విధానంలో హోమక్రతువులు నిర్వహించారు. ఈ పవిత్ర యాగంలో మంత్రి శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి దంపతులు పాల్గొన్నారు. దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలన్న సంకల్పంతో ఈ వరుణ యాగం నిర్వహించామని తెలిపారు. భారతీయ సంస్కృతిలో వర్షాలు కురవాలని యాగాలు, యజ్ఞాలు, పూజలు నిర్వహించడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయం. ఒకవైపు శాస్త్రీయ అంచనాలు, ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్తూనే వర్షం, వ్యవసాయం, ప్రకృతి, మానవ జీవితం పరస్పర సంబంధాన్ని ప్రతిబింబించే సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రకృతి అనుగ్రహించాలని వేడుకున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో ఈసారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ మహా వరుణయాగాన్ని నిర్వహించింది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలి. కృష్ణా గోదావరి నదులు నిండుగా ప్రవహించాలి. శ్రీశైలం, నాగార్జునసాగర్ లతో పాటు అన్ని ప్రాజెక్టులు నిండాలి. రాష్ట్రంలోని ప్రతి చెరువు, ప్రతి కుంట జలకళతో కళకళలాడాలి. భూగర్భ జలాలు పెరగాలి. పంటలు పుష్కలంగా పండాలి. రైతుల ముఖాల్లో చిరునవ్వులు కనిపించాలి. రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి" అని ముఖ్యమంత్రి గారు వరుణ దేవుడిని ప్రార్థించారు. ఈ పవిత్ర వరుణయాగ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీమతి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు శ్రీ కె.కేశవ రావు, శ్రీ పి. సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీ కె. జానారెడ్డి గారితో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రేటర్ ఎన్నికల వ్యూహంపై కాంగ్రెస్ కసరత్తు..ముఖ్య నేతలతో మంత్రి పొంగులేటి సమీక్ష..



హనుమకొండ డీసీసీ భవన్‌లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇదిగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై ముఖ్య నాయకులకు పలు సూచనలు చేశారు.నూతన డీసీసీ కార్యాలయ నిర్మాణానికి భూమి కేటాయింపు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వ్యూహంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె.ఆర్. నాగరాజు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కిసాన్ కాంగ్రెస్ హనుమకొండ చైర్మన్, డీసీసీ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ చైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, మాజీ మేయర్ గుండు సుధారాణి, చైర్మన్లు రియాజ్, అజీజ్ ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, టీపీసీసీ జనరల్ సెక్రటరీలు ఈ.వి. శ్రీనివాస్ రావు, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వీసం సురేందర్ రెడ్డి, రహీమున్నిసా బేగం తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు



చిన్నంబావి : చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహం ఆ ఇంటికి ఆర్థిక భారం కాకూడదని ఈ కానుకను ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని, సంక్షేమ పథకాల పేరు చెప్పి లబ్ధిదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎంతటివారినైనా వదిలేది లేదని, కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు తహసీల్దార్ శ్రీనివాస్, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, సీనియర్ నాయకులు బీచుపల్లి యాదవ్, కొప్పునూర్ గ్రామసర్పంచ్ బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానం



**వనపర్తి : ఆగష్టు 10, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
టిఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎన్.చంద్రయ్య పద్మ ,ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం,పి ఎస్ రంగాపూర్ ద్వితీయ కుమార్తె డాక్టర్ ఎన్. శ్రావణి నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాదు సి హెచ్ సిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా ఉద్యోగం పొందిన సందర్భంగా టి ఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వారిస్వగృహంలో అభినందన తెలియజేస్తూ శాలువా,మెమోంట్ తో సన్మానం చేశారు.ఈ సందర్భంగా డా.శ్రావణి జిల్లా భవన నిర్మాణానికి ఐదువేల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవి ప్రసాద్ గౌడ్,డి.కృష్ణయ్య ఉపాధ్యక్షులు కే.జ్యోతి, బి.వెంకటేష్,కోశాధికారి తిమ్మప్ప,జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, హమీద్, వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నరసింహ, చిన్నస్వామి,రమేష్, రిటైర్ టీచర్ వెంకటేశ్వర గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జైలు గోడలు ఉద్యమాన్ని ఆపలేవు

### ప్రతి అరెస్టు వెయ్యి మందికి స్ఫూర్తి



**హుజూర్‌నగర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**
కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన జైల్ భరో కార్యక్రమాన్ని గోవిందపురంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు జెట్టి ప్రసాద్ మాట్లాడుతూ జైలు గోడలు ఉద్యమాన్ని ఆపలేవని, ప్రతి అరెస్టు మరో వెయ్యి మందికి స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు.అన్యాయానికి వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా అరెస్టులకు సిద్ధపడే పోరాట పద్ధతే జైల్ భరో కార్యక్రమమని తెలిపారు. బ్రిటిష్ కాలం నుంచి వివిధ ప్రజా ఉద్యమాల్లో ఈ విధానాన్ని అనుసరిస్తున్నారని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను పరిరక్షించడంతో పాటు ఎనిమిది గంటల పని దినాన్ని కచ్చితంగా అమలు చేయాలని, కనీస వేతనం రూ.24 వేలుగా నిర్ణయించాలని కోరారు. కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని జెట్టి ప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, గ్రామ ప్రజలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా ను కొనసాగించాలి : బాషిపాక రాములు



**నాంపల్లి:-ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాంపల్లి మండల కేంద్రంలో రైతు బంధు కొనసాగించాలని భాషిపక రాములు డిమాండ్ చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 లో రైతు బీమా పథకాన్ని ప్రారంభించి. కుటుంబంలో రైతు అనివార్య కారణాల వల్ల రైతు చనిపోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించేవారు. ఇప్పటివరకు 2018 నుండి 2024 వరకు 1 కోటి 30 లక్షల కుటుంబాలకు గాను 6680 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అందించి రైతులకు అండగా నిలిచారు. అయితే రైతు బీమా పథకానికి ఈనెల ఆగస్టు 14న గడువు ముగుస్తుండడంతో బీమా ప్రీమియం 1400 కోట్ల బకాయిలు ఎల్ఐసి వారికి చెల్లించకుండా ఈ పథకాన్ని రద్దు చేయాలని కుట్రలు చేస్తుంది. అలాగే నూతనంగా రైతు బీమా దరఖాస్తులు తీసుకోకుండా బందు చేసింది. ఇదే జరిగితే రైతు బీమా పథకం రద్దు అయినట్లే అని ఇక నుండి రైతు మరణిస్తే 5 లక్షల రూపాయలు రానట్లే అని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాబట్టి రైతు బీమా పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం చేస్తున్నాము. లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతు దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు

## బబ్లు కుటుంబానికి మెకానిక్ శ్రీను ఆర్థిక సాయం



**వనపర్తి, ఆగస్టు 9 (తెలంగాణ వాణి బ్యూరో):**
వనపర్తి 15వ వార్డుకు చెందిన బైర్ కమ్మరి బబ్లు మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని 22వ వార్డు కౌన్సిలర్ ఏర్వ అరుణ, మెకానిక్ శ్రీను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, దశదిన కార్యక్రమాల కోసం రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. బబ్లు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## గుత్తికోయ గ్రామాల్లో మలేరియా నివారణకు ఐఆర్ఎస్ స్ప్రేయింగ్



**టేకులపల్లి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
మలేరియా ప్రభావిత గుత్తికోయ గ్రామాల్లో వైద్య సిబ్బంది సోమవారం ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రేయింగ్ (ఐఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. సులానగర్ పీహెచ్‌సీ పరిధిలోని మొట్లగూడెం, సిద్దారం, నాగారపుజోగు గ్రామాల్లో ఇళ్ల లోపలి గోడలకు ఆల్ఫా సైపర్‌మెత్రిన్ మందును నిబంధనల మేరకు పిచికారీ చేశారు.మలేరియా నివారణకు ప్రజలు వైద్య సిబ్బందికి సహకరించాలని, దోమతెరలు వినియోగించడంతో పాటు పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జ్వరం, చలి, వణుకు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలో ఉచిత మలేరియా పరీక్ష చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జాబిశెట్టి శ్రీనివాసరావు, ఆరోగ్య విస్తరణ అధికారి బట్టు పున్నమయ్య, ధనసరి రాంబాబు, రమేష్ బాబు, స్రవంతి, సారమ్మ, కవిత తదితర వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్--మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

**ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి**

**నాంపల్లి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు ఐక్యంగా పోరాటాల్లోకి రావాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు పలువురిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులకు నష్టం కలిగించేలా ఉన్నాయని విమర్శించారు. 8 గంటల పని దినం, సమ్మె హక్కు, ఉద్యోగ



భద్రత, కార్మిక సంఘాల హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, సామాజిక భద్రత కల్పించాలని కోరారు.ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి గ్రామీణ పేదలకు ఏడాదికి కనీసం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ ఏదుళ్ల సునీత మాట్లాడుతూ రైతులకు పంటలకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల్ కన్వీనర్ ఎదుల సునీత కోకన్వీనర్ రేవెల్లి యాదయ్య రైతు సంఘం మండల కార్యదర్శి వాసిపాకమత్తిలింగం వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య గ్రామ పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అబ్బనబోయిన వెంకటయ్య లక్ష్మణ్, గణేష్,కృష్ణయ్య అరుణ సులోచన రావులమ్మ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఒట్టి కోటి వెంకటయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు కోరె లలిత, కవిత అరుణ అలివేలు, రైతు సంఘం నాయకులు కాశయ్య యాదయ్య రాములు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈశ్వరయ్య జయప్రద,తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**వనపర్తి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నాటి రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని పారా--3ను రద్దు చేసి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ హక్కుల సాధన సమితి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బ్లాక్ డే నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి రాజీవ్ చౌక్ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మతం మారినప్పటికీ దళితులపై సామాజిక వివక్ష కొనసాగుతోందని అన్నారు. సిక్కు, బౌద్ధ మతాల్లోని దళితులకు ఎస్సీ హోదా కల్పించిన తరహాలోనే దళిత క్రైస్తవులకు కూడా సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులు, పాస్టర్లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు.రాజ్యాంగ హక్కుల సాధన కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో గొర్ల కృష్ణ, కొమ్ము చెన్నకేశవులు మాదిగ, గంధం భగత్, పుట్ట ఆంజనేయులు, గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ కె.థామస్ బెంజమేన్ ,డేవిడ్ పాస్టర్ ఇమ్మానియేల్ ఎస్సీ. ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు విశ్వం బాబు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ డిఎస్పి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ , సిపిఎం జిల్లా



అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు సిపిఐ జిల్లా అధ్యక్షులు రమేష్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ వార్డ్ కౌన్సిలర్ మదన్ , భారత్ సేవా టీం బాల గోవింద్, కె ఎన్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వీరపోగు గోవింద్, ఐద్వ అధ్యక్షులు లక్ష్మీ, సామాజిక నేత గంధం నాగరాజు, యాకోబు, విజయకుమార్ ఏ. రంజిత్, పి.భాస్కర్ , ప్రసాద్ , పాస్టర్స్ లాజర్స్ యుగేందర్, వేణు జనార్దన్ , మనోహర్ , అమర్ ,పాస్టర్ అనిల్ కుమార్, గోర్ల అనిల్ కుమార్, కె జె ఎస్ సామేలు, గంధం పరంజ్యోతి ,రంగస్వామి మన్మోహన్ రవి , శ్రీను, అజయ్ మాదిగ, చెన్నయ్య మాదిగ, వేదాంత్ , క్రిస్టియన్ పాస్టర్లు, దళిత క్రైస్తవులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక పాలకులపై తిరగబడాలి

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా**

**టేకులపల్లి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులను ప్రజలు ప్రశ్నించాలని సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. షాబీర్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు సెంటర్‌లో ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా షాబీర్ పాషా మాట్లాడుతూ పోడు సాగుదారులపై దాడులు, దౌర్జన్యాలను అడ్డుకునేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని అన్నారు. టేకులపల్లి ప్రాంతంలో నూతన భూగర్భ బొగ్గు గనులు ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. ఆగస్టు 6 నుంచి 14 వరకు చేపట్టిన ప్రజా చైతన్య యాత్రకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సంపూర్ణ మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పేదలు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్



మూడ్ గణేష్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు మచ్చ శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్.పుల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, టేకులపల్లి మండల కార్యదర్శి గుగులోత్ రామ్ చందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, సహాయ కార్యదర్శి నాగార్జున చారి, దేగల రమేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు గుగులోత్ సోనీ, కార్యదర్శి జయమ్మ, మండల నాయకులు రవీందర్, లక్ష్మణ్, మధు, నరేందర్, యువరాజు, శ్యాం బాబు, లాలు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ వీడీసీ చైర్మన్ రెడ్డెం రామకృష్ణారెడ్డిని సన్మానించిన స్నేహితులు



**తల్లాడ, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**

మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డెం రామకృష్ణారెడ్డిని తన తోటి పదవ తరగతి విద్యార్థులు సన్మానం చేశారు. సోమవారం నారాయణపురంలోని ఆయన నివాసం వద్ద పూర్వ విద్యార్థులు రామకృష్ణారెడ్డి దంపతులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి చదివిన స్నేహితునికి ఈ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. ఆయన ఆధ్వర్యంలో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు జమలయ్య, ఉదయశ్రీ, శ్రీనివాసరావు, రమేష్, భాస్కర్ రావు, శివరామచంద్రమూర్తి, వెంకటేశ్వర్లు, రవి, అజయ్ కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వరుణ యాగంలో సీఎం రేవంత్‌రెడ్డికి విప్ బీర్ల అయిలయ్య స్వాగతం

**యాదగిరిగుట్ట, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ నాగార్జునసాగర్‌లో నిర్వహించిన వరుణ యాగంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యమంత్రికి పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులు, 11 హోమగుండాలతో వేద మంత్రోచ్ఛారణల మధ్య యాగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, సాగునీటి వనరులు పుష్కలంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికి యాగంలో పాల్గొనే అవకాశం లభించడం సంతోషంగా ఉందన్నారు.





## ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎంబడి మహేష్

**జగిత్యాల/వెల్గటూర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
వెల్గటూర్ మండలం రాంనూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎంబడి మహేష్‌ను రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం కార్యవర్గ సభ్యునిగా నియమించారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బొట్ల కార్తీక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉప సర్పంచ్‌ల సమస్యలను ఫోరం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఫోరం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పలువురు ఉప సర్పంచ్‌లు,



నాయకులు మహేష్‌కు అభినందనలు తెలిపారు.





## అభ్యుదయ యూత్ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా లింగస్వామి గౌడ్**

**చౌటుప్పల్ ఆగస్టు 10 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డు రామ్‌నగర్ కాలనీలో 'అభ్యుదయ యూత్ కమిటీ' నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం కాలనీలో యూత్ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా సమావేశమై ఈ ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా చెవ్వగొని వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా తోర్పునూరి లింగస్వామి గౌడ్, ఉపాధ్యక్షుడిగా మార్గం నరసింహ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. కాలనీ సమస్యల పరిష్కారంతో పాటు యువతను సన్మార్గంలో నడిపించేందుకు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు తమవంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారులు చెరుకు అశోక్ గౌడ్, వర్కాల కుమార్ గౌడ్, తోర్పునూరి మహేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు తోర్పునూరి బాబు గౌడ్, బొల్లోజు విశ్వరూప చారి, బాలగోని నరసింహ, తోర్పునూరి నరసింహ, తోర్పునూరి రవి, ఉష్కాగుల శ్రీశైలం, కళ్లెం నాగరాజ్, చెవ్వగొని మహేష్, చెరుకు లింగస్వామి, సందగళ్ళ నాగరాజు, తోర్పునూరి సాయి, నవీన్ చారి, చెరుకు రాము, చెవ్వగొని రమేష్, చెరుకు సాయి, తోర్పునూరి శివప్రసాద్ పాల్గొన్నారు.

## కేటీఆర్ చేతుల మీదుగా బోనాల పాట విడుదల



**నాంపల్లి: ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాంపల్లి మండల పరిధిలోని దామెర గ్రామానికి చెందిన మండల పెద్దులు కుమార్తె ప్రణీత బోనాల పండుగ సందర్భంగా నూతనంగా చిత్రీకరించిన పాటను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ చేతుల ఈద్గా బోనాల పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రణీత అఫీషియల్ యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణీతని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దామెర సహదేవ్, ఉప సర్పంచ్ కాటబోయిన శంకరయ్య, మండల పెద్దులు ,గాజుల హరిబాబు, నక్క శ్రీనివాసులు, మంటిపెల్లి శివకుమార్, వల్లపు పర్వతాలు, సిరిపంగి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి

**వనపర్తి, పెబ్బేరు సివరేజ్ ప్రాజెక్టులకు రూ.29.20 కోట్లు మంజూరు**



**వనపర్తి, ఆగస్టు 9 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీల్లో మురుగునీటి నిర్వహణ వ్యవస్థను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం రూ.29.20 కోట్లతో సివరేజ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విజ్ఞప్తికి సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేయించారు.స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 కింద హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో వనపర్తి మున్సిపాలిటీకి రూ.20 కోట్లు, పెబ్బేరుకు రూ.9.20 కోట్లు కేటాయించారు. త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రాజెక్టు ద్వారా ఇళ్ల నుంచి, వాణిజ్య సముదాయాల నుంచి వెలువడే మురుగునీటిని శాస్త్రీయంగా సేకరించి, సివరేజ్ వ్యవస్థ ద్వారా తరలించి శుద్ధి చేసే సదుపాయాలు ఏర్పడనున్నాయి. దీంతో పట్టణ పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రయోజనం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, వనపర్తి నియోజకవర్గ పట్టణాభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.

## హోటళ్లలో తినుబండారాలు తింటున్నారా.. జర జాగ్రత్త!

- వాడిన నూనెను పదేపదే వినియోగిస్తే ఆరోగ్యానికి ముప్పు
- హోటళ్లపై తనిఖీలు చేపట్టాలని ప్రజల డిమాండ్



**నారాయణఖేడ్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తినుబండారాలు కొనుగోలు చేసే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వంట నూనెను పదేపదే వినియోగించడం వల్ల ఆహార నాణ్యత దెబ్బతినడంతో పాటు ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని చెబుతున్నారు.నారాయణఖేడ్ పట్టణంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వంట నూనె వినియోగం, పరిశుభ్రత ప్రమాణాలను సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేయాల్సిన అవసరం ఉంది. అయితే పట్టణంలో ఆహార భద్రత తనిఖీలు అంతంతమాత్రంగానే ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన ఆహార భద్రతపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. వాడిన నూనెను పదేపదే వినియోగించే హోటళ్లపై చర్యలు తీసుకోవడంతో పాటు, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నారాయణఖేడ్ పట్టణంలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలను తనిఖీ చేసి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

## అక్రమ అరెస్టులకు భయపడేది లేదు: కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొఠారి నర్సింలు

### నాగల్‌గిద్దలో కార్మికుల నిరసన.. పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు



**నారాయణఖేడ్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: కార్మిక, కర్షకుల హక్కుల పరిరక్షణ కోసం సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన జైల్ భరో కార్యక్రమంలో భాగంగా నాగల్‌గిద్ద మండల కేంద్రంలో సోమవారం నిరసన చేపట్టారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కెవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొఠారి నర్సింలు, సీఐటీయూ మండల నాయకుడు గణపతి మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే విధానాలను ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం కార్మికులకు నష్టం కలిగిస్తుందని అన్నారు. గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో పేదలపై భారం పెరుగుతోందని, కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను ప్రభుత్వాలు విడనాడాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను అడ్డుకోవాలని, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులకు భయపడకుండా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నిర్మలా, సంగిత, సవితా, సురేఖ, జ్యోతి, అల్ వేణీ, విద్యావతి, రుక్మిణీ, తూకరం, సాయి, దాస్, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై నిరంతరం పోరాడుతాం

### టిడబ్ల్యూజెయఫ్ కార్యదర్శి కొత్తకొండ సత్యం



**పటాన్ చెరు, ఆగస్టు 10, (తెలంగాణ వాణి):**
జర్నలిస్టుల సమస్యలపై యూనియన్లకు అతీతంగా నిరంతరం పోరాడతామని పటాన్ చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కార్యదర్శి కొత్తకొండ సత్యం అన్నారు. సోమవారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు ఇటీవల పటాన్ చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడవ మహాసభలో కార్యదర్శిగా తిరిగి కొత్తకొండ సత్యం ఎన్నికైన సందర్భంగా వారికి శాలువాతో ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి సత్యం మాట్లాడుతూ.. మా యొక్క ఫెడరేషన్ సంఘంపై అభిమానంతో మమ్మల్ని సత్కరించిన జర్నలిస్టులకు పటాన్ చెరు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శేఖర్ గౌడ్, మహేష్ గౌడ్, విజయ్, జింకల శ్రీనివాస్, మున్నీ శ్రీనివాస్, సంతోష్, పాల్గొన్నారు.

## దుబ్బ మల్లన్న ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు

### ఆలయ అభివృద్ధిపై పరిశీలన.. అధికారులకు ఘన సన్మానం



**జమ్మికుంట, ఆగస్టు 10, (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రసిద్ధ దుబ్బ మల్లన్న దేవస్థానాన్ని దేవాదాయ శాఖ అధికారులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, దేవస్థాన అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమీక్షించారు. ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులను దేవస్థానం చైర్మన్ ముద్దమల్ల రవి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, దేవస్థాన అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి అవసరమైన చర్యలను చేపట్టాలని స్థానికులు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మారం మొదటి వార్డు కౌన్సిలర్ దివ్య బిక్షపతి, రెండో వార్డు కౌన్సిలర్ పోలేని శిల్ప వేణు, ఆలయ ఈఓ సుభద్ర, దేవస్థాన ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేజ్ బోర్డు కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలి

### నాలుగు జాతీయ కార్మిక సంఘాల డిమాండ్

**మందమర్రి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
12వ వేజ్ బోర్డు కమిటీని వెంటనే ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మందమర్రి ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు, అలవెన్సులు పెంచి కార్మికుల జీవన ప్రమాణాలను కాపాడాలని కోరారు. ఉద్యోగ భద్రత, కార్మిక హక్కులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏరియా జీఎం రాధాకృష్ణకు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి మంద మర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ. సెంట్రల్ సెక్రటరీ ఏం డి.అక్బర్ అలీ. ఏరియా నాయకులు దాగం మల్లేష్.ఐ



ఎన్టీయుసి సెంట్రల్ సెక్రటరీ కాంపెల్లి సమ్మయ్య. ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య. రామ్ శెట్టి నరేందర్. సిఐటీయు అధ్యక్షుడు సాంబార్ వెంకటస్వామి. కార్యదర్శి అల్లి రాజేందర్, హెచ్ఎంఎస్ ఏరియా నాయకులు పార్వతి రాజిరెడ్డి. శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.

## వరంగల్ ఐటీఐని 'హబ్'గా అప్‌గ్రేడ్ చేయాలి

- పీఎం-సేతు కింద హాస్టల్ మంజూరు చేయాలి
- కేంద్ర మంత్రి జయంత్ చౌదరికి ఎంపీ కడియం కావ్య వినతి

**హనుమకొండ, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**
వరంగల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ను పీఎం-సేతు పథకం కింద 'స్పోక్' నుంచి 'హబ్'గా అప్‌గ్రేడ్ చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరిని కోరారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. 1959లో ఏర్పాటైన వరంగల్ ఐటీఐలో ప్రస్తుతం సుమారు 1,402 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని ఎంపీ తెలిపారు. ప్రాంతంలో పారిశ్రామిక రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో ఆధునిక సాంకేతిక శిక్షణ, పరిశ్రమలకు అనుగుణమైన కోర్సులు, అప్రెంటిస్‌షిప్, ఉపాధి అవకాశాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ ఐటీఐని హబ్‌గా, హనుమకొండ, కాజీపేట, భూపాలపల్లి, మహబూబాబాద్ ఐటీఐలను స్పోక్‌లుగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. అలాగే వరంగల్ ఐటీఐలో ప్రత్యేక హాస్టల్ సదుపాయం లేనందున, దూర ప్రాంతాల విద్యార్థుల కోసం



పీఎం-సేతు కింద ఆధునిక హాస్టల్ భవనాన్ని మంజూరు చేయాలని కోరారు. వరంగల్ ఐటీఐ అప్‌గ్రేడ్‌తో పాటు హాస్టల్ మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ కడియం కావ్య కేంద్ర మంత్రిని విజ్ఞప్తి చేశారు.

## జిన్నారం మున్సిపాలిటీలో ఘనంగా బోనాల ఉత్సవాలు

### పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢమాస బోనాల ఉత్సవాలను జిన్నారం మండలంలోని ఇమామ్‌నగర్, సోలక్‌పల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.



## గన్నేరువరం రోడ్డుకు మోక్షమెప్పుడు?

### గుండ్లపల్లి--పొత్తూరు డబుల్ రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి : బీజేపీ డిమాండ్

**తిమ్మాపూర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి--పొత్తూరు డబుల్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గుండ్లపల్లి స్టేజి వద్ద రాస్తారోకో నిర్వహించారు. మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ నాయకత్వంలో నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను శాంతింపజేశారు.వర్షాలు కురిసిన ప్రతిసారీ గన్నేరువరం పెద్దచెరువు మత్తడి పొంగడంతో రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని బీజేపీ నాయకులు తెలిపారు. మత్తడి వద్ద శాశ్వత బ్రిడ్జి నిర్మించడంతో పాటు అవసరమైన కల్వర్టులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వరదల్లో ఇద్దరు యువకులు కొట్టుకుపోయిన ఘటనలను గుర్తుచేస్తూ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.గుండ్లపల్లి--గన్నేరువరం రహదారిపై గుంతలు, కంకర కుప్పలు, అసంపూర్తి పనులతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.



గత ప్రభుత్వ హయాంలో రూ.70 కోట్ల నిధులు మంజూరైనా పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. నెల రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి, సొల్లు అజయ్‌వర్మ, విలాసాగరం రామచంద్రం, మచ్చ సాయి, పుల్లెల జగన్, పుల్లెల రాము, గాలిపెల్లి శంకర్, గూడెల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన మహిళకు ఎమ్మెల్యే ప్రథమ చికిత్స

### ప్రమాద స్థలంలో మానవత్వం చాటుకున్న డా. కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ప్రథమ చికిత్స అందించి మానవత్వం చాటుకున్నారు.ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ ఎస్సీ సెల్ సమావేశానికి హాజరై కరీంనగర్‌కు తిరిగి వస్తున్న ఎమ్మెల్యే మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదాన్ని గమనించి వెంటనే తన వాహనాన్ని ఆపారు. గాయపడిన మహిళ వద్దకు చేరుకుని ముఖంపై కారుతున్న రక్తాన్ని శుభ్రం చేసి, ఆయింట్‌మెంట్ పూసి కట్టు కట్టి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం అంబులెన్స్‌కు సమాచారం అందించి, క్షతగాత్రురాలిని సమీప ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో వెంటనే స్పందించి బాధితురాలికి సహాయం చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను పలువురు అభినందించారు.



## బిజెపి పార్టీ కార్యవర్గ నాయకుల సమావేశం

**మెదక్ జిల్లా ఆగస్టు 10 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు . ఈ కార్యవర్గ సమావేశంలో భాగంగా ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాములు నాయక్ , ఎస్టి జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి మూడవత్ కుమార్ నాయక్ లను నియమించారు . ఈ సందర్భంగా నియమిత నాయకులు మాట్లాడుతూ.... పార్టీ మాపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించడం చాలా సంతోషంగా ఉంది . భారతీయ జనతా పార్టీని గ్రామ గ్రామాన వీధి వీధినా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడే విధంగా పార్టీ బలపడే విధంగా మా వంతు కృషి చేస్తామని తెలిపారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా



జిల్లా ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా రాంచందర్ నాయక్ మూడవ శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు .

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలి

### టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్ రెడ్డి

**పటాన్‌చెరు, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆగస్టు 11న ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో టీయూడ బ్ల్యూజే--ఐజేయూ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చించి, పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడంతో పాటు నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు చెప్పారు. సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ.కె. ఫైజల్ ముఖ్య అతిథిగా హాజర వుతారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్దుల్ బాసిద్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కలిపించాలి

### డాక్టర్. ఈదునూరి. వెంకటేశ్వర్లు

**నర్సంపేట: ఆగస్టు 10(తెలంగాణ వాణి)**



తెలంగాణ రాష్ట్రంలోని బస్సులలో మహిళలకు ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లుగానే వికలాంగులకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం వికలాంగులకు సదరం సర్టిఫికెట్ తో ఉచిత ప్రయాణం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి వికలాంగుల విజ్ఞప్తి.వికలాంగులకు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వలన చాలా మేలు జరుగుతుంది . వికలాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లయితే మహిళల వలె ఈ సౌకర్యం వికలాంగులకు ప్రయాణపరంగా ఎంతో మేలు కలుగుతుంది . ప్రస్తుతం వికలాంగుల మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు. పురుష వికలాంగులు వివిధ పనుల నిమిత్తం వివిధ ప్రాంతాలకు ప్రయాణం చేయడం సులువు అవుతుంది.ఆర్టీసీ ఉన్నత అధికారులు వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాము.స్మార్ట్ కార్డు సైజ్ లో వికలాంగులకు బస్సులలో ఉచిత ప్రయాణం చేసే విదంగా ఆదేశాలు జారీ చేయాలి. ఈ విధానం వలన ఉద్యోగులు. విద్యార్థులు. చిరువ్యాపారాలకు ఎంతోమేలు సౌకర్యం గా ఉంటుంది.

## ఉద్రిక్తతల నడుమ పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ప్రతిష్ఠ



**నర్సంపేట: ఆగస్టు 10(తెలంగాణ వాణి)**
ఉద్రిక్తతల నడుమ దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది...అనంతరం వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కొబ్బరికాయ కొట్టి, విగ్రహానికి పూలమాల వేసి ఘనంగానివాళులర్పించారు.ప్రజా సేవ చేసిన దివంగత నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి స్మారకంగా విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్మించినం పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ గద్దె కూల్చివేయడం దుర్మార్గంవిగ్రహ ఆవిష్కరణను అడ్డుకోవడం ప్రయత్నించిన చివరికి గద్దెను కట్టి పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ ,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ రాయుడు రవీందర్ రెడ్డి, నల్ల మనోహర్ రెడ్డి, గుగులోతు రామస్వామి నాయక్, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, గోనె యువరాజ్, మండల శ్రీనివాస్ ,గట్టిగా అజయ్, వేణు,ముద్దల శ్రీధర్ రెడ్డి, నాడెం శాంతి కుమార్, పులిగిల్ల యాదగిరి ,దార్ల రమాదేవి ,నాగిశెట్టి ప్రసాద్, రావుల సతీష్ ,అప్పాల సుదర్శన్ ,పెరుమాండ్ల రవి, దోనాల రవి, రాయరాకుల సారంగం, పట్టణ , మండల ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ప్రాణాలను కాపాడే నిజమైన దేవుళ్లు వైద్యులు

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్ పర్తి ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
అరెపల్లిలోని వజ్ర గార్డెన్‌లో తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ రాష్ట్ర మహాసభలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులు నిజమైన దేవుళ్లని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మారుమూల ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్యులకు సూచించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అబద్ధపు ప్రచారంతో గద్దెనెక్కిన బీజేపీని ప్రజలే గద్దెదింపుతారు

### సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్



**తిమ్మాపూర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సోషల్ మీడియా ద్వారా అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వాన్ని అదే సోషల్ మీడియా వేదికగా ప్రజలు గద్దెదింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు.సీపీఐ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో ప్రారంభమైన ప్రచార జాతా సోమవారం తిమ్మాపూర్ మండలంలోని పర్లపల్లి, మొగిలిపాలెం, పొలంపల్లి గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగం, నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధరపై చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులకు పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే ఆందోళనకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంత పూడ్చేందుకు ముందుకొచ్చిన కాంగ్రెస్ నాయకుడు

### అభ్యంతరం తెలిపిన మాజీ ఎంపీపీ





**పెద్ద శంకరంపేట, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
పెద్ద శంకరంపేట పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన భారీ గుంతను పూడ్చేందుకు కాంగ్రెస్ నాయకుడు మురళి పంతులు ముందుకు రావడంతో స్వల్ప వివాదం చోటుచేసుకుంది. బ్యాంకు సమీపంలోని రహదారిపై ఏర్పడిన గుంతను తన సొంత ఖర్చులతో పూడ్చేందుకు ఆయన మరమ్మతు పనులు ప్రారంభించగా, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు మురళి పంతులు తెలిపారు.గ్రామపంచాయతీ అనుమతి లేకుండా పంచాయతీ పరిధిలో పనులు చేపట్టడం సరికాదని జంగం శ్రీనివాస్ పేర్కొన్నట్లు తెలిపారు. అయితే, గుంత కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నందున ప్రజల సౌకర్యార్థం స్వచ్ఛందంగా మరమ్మతులు చేపట్టినట్లు మురళి పంతులు వివరించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. అనంతరం రెండు, మూడు రోజుల్లో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గుంతను పూడ్చి రహదారికి మరమ్మతులు చేపడతామని జంగం శ్రీనివాస్ హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. రహదారి మరమ్మతులను త్వరగా పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

## పెన్షన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

### మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి

**తిమ్మాపూర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**



వృద్ధాప్య, బీడీ కార్మికుల పెన్షన్లను వెంటనే పెంచి అందించాలని తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల పెంపుపై రెండున్నరేళ్లుగా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించినప్పటికీ మీ–సేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ ఆప్షన్ కనిపించకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు.ఆగస్టు 15 నుంచి పెంచిన పెన్షన్లు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వృద్ధులు, బీడీ కార్మికుల పెన్షన్ల పెంపుపై కూడా స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు.

## తప్పిపోయి వచ్చిన గేదెకు బహిరంగ వేలం



**డిండి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
డిండి మండలం దాసరి నెమలిపూర్ గ్రామంలో మూడేళ్లుగా ఆశ్రయం పొందుతున్న తప్పిపోయిన పాడి గేదెను ఈ నెల 20న బహిరంగ వేలం వేయాలని గ్రామపంచాయతీ నిర్ణయించింది.స్థానికుల వివరాల ప్రకారం.. మూడేళ్ల క్రితం తప్పిపోయిన గేదె దాసరి నెమలిపూర్ గ్రామానికి చేరుకుంది. అప్పటి నుంచి రైతు కొత్తగొల్ల జంగయ్య గేదెకు మేత అందిస్తూ సంరక్షిస్తున్నారు. ఇటీవల దేవరకొండకు చెందిన యాదయ్య గేదె తనదేనని చెప్పడంతో గ్రామ పెద్దలు గేదె గుర్తులపై ప్రశ్నించగా సరైన సమాధానాలు ఇవ్వలేకపోయినట్లు తెలిపారు.దీంతో అసలు యజమాని ఇప్పటివరకు గుర్తించబడకపోవడంతో ఆగస్టు 20న గ్రామపంచాయతీ లేదా గ్రామ చావడి వద్ద బహిరంగ వేలం నిర్వహించాలని నిర్ణయించినట్లు సర్పంచ్ రఫియాబషీర్ తెలిపారు. వేలం ద్వారా వచ్చిన మొత్తంలో గేదెను సంరక్షించిన రైతుకు పోషణ ఖర్చులు అందించి, మిగిలిన మొత్తాన్ని గ్రామాభివృద్ధికి వినియోగిస్తామని పేర్కొన్నారు. గేదెకు అసలైన యజమాని ఎవరైనా ఉంటే సరైన ఆధారాలతో వేలానికి ముందే గ్రామపంచాయతీని సంప్రదించాలని సర్పంచ్ కోరారు.

# వరుణ యాగం కాదు.. మానవ ప్రయత్నం చేయాలి

**- ప్రాజెక్టులపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన మాజీ మంత్రి జీవన్‌రెడ్డి**

**జగిత్యాల, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎల్‌నినో ప్రభావంతో రానున్న నీటి సంక్షోభంపై గత ఆరు నెలలుగా హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు వరుణ యాగాలు నిర్వహించడం విస్మయం కలిగిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి విమర్శించారు. జగిత్యాలలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను వినియోగించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, కన్నెపల్లి పంప్‌హౌస్ వద్ద కాఫర్ డ్యామ్ నిర్మించి నీటిని ఎగువ ప్రాంతాలకు తరలించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై మూడు



బడ్జెట్లు గడిచినా ప్రభుత్వం ముందడుగు వేయలేదని విమర్శించారు. కాళేశ్వరం, తుమ్మిడిహెట్టి తదితర ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రైతులకు భరోసా కల్పించేందుకు ఫసల్ బీమా యోజనను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. "యాగాలు చేయడం మంచిదే.. కానీ ప్రభుత్వ బాధ్యతలను నిర్వర్తిస్తూ మానవ ప్రయత్నం కూడా చేయాలి. ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం చేస్తే ప్రజలు క్షమించరు" అని జీవన్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పర్వీన్ మున్నా, కళ్లెపెల్లి దుర్గయ్య, సామల రాజశేఖర్, తోట హరీశ్, శీలం ప్రవీణ్, రాధాకిషన్, నేహాల్, సాయి కుమార్, స్వామిరెడ్డి, గుండా మధుసూదన్, రాగుల రాజు, సన్నిత్‌రావు, గంగిపెల్లి వేణు, అతవుల్లా, నక్క జీవన్, అభి, హరి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు

- ఎండపల్లిలో క్షేత్రస్థాయి శ్రేణుల ఆవేదన..
- 'కంటికి రెప్పలా కాపాడుకున్నాం..

**ఇప్పుడు కనుమరుగయ్యేలా చేస్తారా?'**

**ఎండపల్లి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
ధర్మపురి నియోజకవర్గంలోని ఎండపల్లి మండల కాంగ్రెస్‌లో అంతర్గత అసంతృప్తి బహిర్గతమవుతోంది. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచి, గ్రామస్థాయిలో కాంగ్రెస్ జెండాను బలోపేతం చేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించడం లేదనే ఆవేదన వ్యక్తమవుతోంది. కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు గుర్తింపు ఏది?ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ కోసం పనిచేసి, అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న తమను అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకోవడం లేదని పలువురు స్థానిక నాయకులు వాపోతున్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తూ, ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారిని విస్మరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏకపక్ష నిర్ణయాలపై అసంతృప్తిఎండపల్లి మండలంలో నాయకత్వ తీరు, ఏకపక్ష నిర్ణయాలు, క్షేత్రస్థాయి కార్యకర్తల పట్ల నిర్లక్ష్యంపై శ్రేణుల్లో



అసంతృప్తి నెలకొన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

**సమస్యలు పరిష్కరించకపోతే నష్టం తప్పదా?**
అంతర్గత విభేదాలను వెంటనే పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో పార్టీకి రాజకీయంగా నష్టం జరిగే అవకాశం ఉందని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అధిష్ఠానం, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గౌరవం, గుర్తింపు కల్పించాలని కోరుతున్నారు.

## బీసీల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పుంజాల శివశంకర్

**పెద్దపల్లి :ఆగస్టు 10 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
న్యాయశిఖరుడు, బీసీల అంబేద్కర్‌గా పేరొందిన మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ పుంజాల శివశంకర్ 97వ జయంతిని పురస్కరించుకొని రామగుండం పట్టణంలోని తబిత అనాథ ఆశ్రమంలో రామగుండం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకులు పుంజాల శివశంకర్ చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మున్నూరు కాపు సామాజిక వర్గంతో పాటు బీసీలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.సామాజిక న్యాయం, బీసీల హక్కుల సాధన కోసం పుంజాల శివశంకర్ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు. బీసీలకు మరో అంబేద్కర్‌గా ఆయనను అభివర్ణిస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.




అనంతరం తబిత అనాథ ఆశ్రమంలోని పిల్లలకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అప్పాసి శ్రీనివాసు, పానుగంటి సత్యనారాయణ, చల్లా శ్రీనివాస్, ఈసంపల్లి తిరుపతి, మల్కా ప్రసాద్, తూండ్ల శ్రీనివాస్, సాధు రమేష్, దాని సావన్, బద్రి సాయి తదితర మున్నూరు కాపు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు

## కొల్చారం మండల గర్భిణీ స్త్రీలకు "మాతృదేవోభవ" కానుక

**మెదక్ జిల్లా/ కొల్చారం / ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కొల్చారం మండలంలో 300 మంది గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రోటీన్ కిట్ల పంపిణీ కొల్చారం మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన గర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారు "మాతృదేవోభవ" కార్యక్రమం ద్వారా 300 ప్రోటీన్ కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు. కొల్చారం మండల కేంద్రంలోని బాబా గార్డెన్స్, రంగపేటలోని శ్రీ రంగనాయక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో గర్భిణీ స్త్రీలకు ప్రోటీన్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి గారు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు అవసరమైన పోషకాహారం అందించడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యానికి తోడ్పడాలనే ఉద్దేశంతో "మాతృదేవోభవ" కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి తల్లి ఆరోగ్యంగా ఉండటం, ప్రతి బిడ్డ ఆరోగ్యంగా జన్మించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం గర్భిణీ స్త్రీలతో కలిసి ఆవుల రాజిరెడ్డి గారు



భోజనం చేశారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ అనుకూల విధానాలను మానుకోవాలి

- లేకపోతే మోదీ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దింపుతారు
- జైల్ భరో కార్యక్రమంలో సీఐటీయూ,

**ప్రజా సంఘాల నాయకుల హెచ్చరిక**

**నర్సాపూర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడకపోతే ప్రజలే మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతారని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శీను హెచ్చరించార ు.సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జాతీయ కమిటీల పిలుపు మేరకు సోమవారం నిడమనూర్ మండల కేంద్రంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాస్తారోకో చేపట్టిన నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను, విద్యుత్ సవరణ చర్యలను విరమించుకోవాలని కోరారు.కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలను విరమించుకోవాలని డిమాండ్



చేశారు.నిత్యావసర ధరల పెరుగుదల, నిరుద్యోగం, కార్మికుల వేతనాలపై ప్రభావం వంటి సమస్యలను పరిష్కరించకుండా మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్ర ప్రభుత్వం మార్చుకోకపోతే మరిన్ని ఉద్యమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు నడ్డి నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు ఆకారపు నరేష్, మల్లీ కంటి చంద్రశేఖర్, వింజమూరి శివ, కుంచెం శేఖర్,వెంపటి మహేష్,, ముత్యాల కేశవులు, గుత్తా శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు లింగయ్య, శ్యామల రాజేష్, చిత్రం శ్రీను, కందుల పరమేష్, వెంకటమ్మ, సైదమ్మ, మేరమ్మ, సాంబయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు



## రహదారికి అడ్డంగా పెరిగిన చెట్ల తొలగింపు

**పెద్దపల్లి :ఆగస్టు,10(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామం నుంచి ఎక్లాస్పూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి అడ్డంగా పెరిగిన చెట్లను జేసీబీ సహాయంతో తొలగించి రహదారిని శుభ్రం చేయించారు.రహదారికి ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు రోడ్డుపైకి విస్తరించడంతో బస్సులు, ఆటోలు, ట్రాలీలు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు సర్పంచ్ గాదె స్రవంతి--సుధాకర్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన సర్పంచ్ గాదె స్రవంతి--సుధాకర్ వెంటనే జేసీబీని ఏర్పాటు చేసి రహదారికి అడ్డంగా ఉన్న చెట్లు, కొమ్మలను తొలగించి రహదారిని శుభ్రం చేయించారు. దీంతో వాహనదారులకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు రహదారిపై ప్రమాదాల ముప్పు కూడా తగ్గిందని స్థానికులు తెలిపారు.
గ్రామ ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ గాదె స్రవంతి--సుధాకర్ తెలిపారు. రహదారి పరిసరాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు గ్రామ ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

## పట్టణ గంగపుత్ర బెస్త సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**మెట్‌పల్లి పట్టణం:ఆగస్టు10 (తెలంగాణ వాణి)**
మెట్‌పల్లి పట్టణ గంగపుత్ర బెస్త సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా పట్టణంలోని గంగపుత్ర బెస్త సంఘంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పారిపెల్లి కిషన్,ఉపాధ్యక్షుడిగా మాన్కాల పోషయ్య,ప్రధాన కార్యదర్శి కుడుముల సాయన్న,కోశాధికారిగా చింత కింది సురేష్, సహాయ కార్యదర్శిగా సుభాష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని పట్టణ మత్స్య సొసైటీ అధ్యక్షుడు పర్రెశంకర్14వ వార్డు గంగపుత్ర నాయకుడు పర్రె సంతోష్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. గౌరవ సలహాదారులుగా పరిమి నరసయ్య,మాన్ కల చిన్నయాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈసందర్భంగా అధ్యక్షుడు పారుపల్లి కిషన్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

## ఉప్పల్ విద్యార్థులకు ఫీజు రాయితీ ఇవ్వాలి

### మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డితో సమావేశమైన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఆగస్ట్ 10 (తెలంగాణ వాణి)**
మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలల్లో చదువుతున్న ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పేద మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. ఈ విషయమై ఆయన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆర్థిక కారణాల వల్ల ఏ ఒక్క విద్యార్థీ ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఫీజు రాయితీ అంశాన్ని మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులను ఆదుకుని వారు నిరభ్యంతరంగా చదువు కొనసాగించేలా మల్లారెడ్డి ఇంజినీరింగ్ యాజమాన్యం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలకు విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- బస్సు ఆటో డ్రైవర్లకు స్టీల్ బాటిళ్ల పంపిణీ
- జేసీఐ హైదరాబాద్ చేంజ్ మేకర్స్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం





**చెంగిచర్ల, ఆగస్ట్ 10 (తెలంగాణ వాణి)**
ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టి పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జేసీఐ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు జేసీ సురేష్ గోంప పిలుపునిచ్చారు. మేడ్చల్ జిల్లా చెంగిచర్ల డిపో ప్రాంగణంలో 'సస్టైనబుల్ షిప్పింగ్' కార్యక్రమంలో భాగంగా జేసీఐ హైదరాబాద్ చేంజ్ మేకర్స్ ఆధ్వర్యంలో బస్సు ఆటో డ్రైవర్లకు ఉచితంగా స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు జోన్ ప్రెసిడెంట్ గౌతమ్ కుమార్ జైన్ మాట్లాడుతూ ప్రతిరోజూ విధుల్లో ఉండే డ్రైవర్లు అధికంగా ప్లాస్టిక్ బాటిళ్లను ఉపయోగిస్తుంటారని వారిలో మార్పు తెచ్చేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. నిత్య జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన ప్రత్యామ్నాయాలను వాడాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జోన్ ఉపాధ్యక్షులు మహేందర్ జయంత్ జేసీఐ హైదరాబాద్ చేంజ్ మేకర్స్ చార్టర్ ప్రెసిడెంట్ పెంట శ్రవణ్ కుమార్ ప్రెసిడెంట్ రవి ముప్పిడి కార్యదర్శి రాజు నెల్లూరు ఉపాధ్యక్షుడు రాము గొడుగు జూనియర్ జేసీ దీక్షిత్ శ్రీహిత్ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ యూత్ అధ్యక్షునిగా కోయ యాకూబ్ ఎన్నిక



**రాజపేట ఆగస్టు 10 (తెలంగాణ వాణి విలేకరి)**
మండల కేంద్రంలోని నవ భారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక ఏకగ్రీవంగా జరిపారు. సోమవారం ఎన్నికలలో యూత్ అధ్యక్షులుగా కోయ యాకూబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పెద్దోళ్ల కమలాకర్, కార్యదర్శిగా రామ్ గళ్ళ కిరణ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాజపేట సర్పంచ్ మధు,మాజీ ఉప సర్పంచ్ కోయ ఉపేందర్ , దేశాపండ ప్రసాద్, మాజీ అధ్యక్షులు యూత్ కోయా జాన్, సిరిపంగ కుమార్, రాజు, ఆంజనేయులు, రవి ,రంగోల శ్రీనివాస్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. సందర్భంగా కోయ యాకుబ్ మాట్లాడుతూ ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నవభారత్ యూత్ ఆధ్వర్యంలో అందరి సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని చెప్పారు. అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్య దర్శులను సత్కరించి అభినందించారు.

## కాప్రాలో వైభవంగా బోనాల ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి



**కాప్రా, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
కాప్రా డివిజన్ పరిధిలోని పలు దేవాలయాల్లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిరాంనగర్ శ్రీ నల్లపోచమ్మ దేవాలయం, ఇందిరానగర్ నల్లపోచమ్మ ఆలయం, సాయిబాబానగర్ ఎల్లమ్మ దేవాలయం, ఎల్లారెడ్డిగూడ పోచమ్మ ఆలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. హైదరాబాద్‌లో నెల రోజులపాటు వివిధ ప్రాంతాల్లో బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, సీతారామ్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి మురళి, బట్టల శ్రీనివాస్, కొబ్బరి నాగరాజు, జిల్లా మైనారిటీ చైర్మన్ అజీజ్, భూపాల్ రెడ్డి, విఠల్ నాయక్, వంపుగూడ డివిజన్ అధ్యక్షుడు టీలు యాదవ్, కాప్రా డివిజన్ అధ్యక్షుడు తెన్నరు శ్రీహరి, పూర్ణ యాదవ్, జగదీష్, రాజు, రాకేష్ యాదవ్, లింగం, సత్యనారాయణ, ప్రశాంత్ గౌడ్, మనోజ్, ఇమ్రాన్, సంతోష్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# రామస్వామి గుట్ట వద్ద శ్రీ రామలింగేశ్వరస్వామి గిరిప్రదక్షిణ

**రాజపేట ఆగస్టు; 10 (తెలంగాణ వాణి విలేకరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపురం మహిమానితమైన రామస్వామి గుట్ట త్రేతాయుగంలో సీత అన్వేషణకై వెళుతూ ఈ కొండపై శ్రీరాముడు తన పాదం మోపి శివలింగం ప్రతిష్టించి పూజించి శ్రీరామలక్ష్మణులు ధనుర్ బాణములు చేతబట్టి ఏకశిలపై వెలిసిన పురాతన ఆలయం రామస్వామి గుట్ట వద్ద సోమవారం ద్వాదశి ఆరుద్ర నక్షత్రం పర్వదీనన్ని పునస్కరించుకొని రామస్వామి గుట్ట గిరి ప్రదక్షణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ పార్వతీ పరమేశ్వరల కు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ప్రజా ప్రతినిధులు భక్తులతో గిరి ప్రదక్షిణ మహోత్సవమును శివనామ స్మరణతో రామనామ స్మరణతో నిర్వహించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శించుకుని భక్తులు ప్రత్యేక అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ





రామలింగేశ్వర స్వామికి నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామస్వామి గుట్ట ఆలయ ప్రాంగణం అంతా భక్తి పరవశంతో శివనామ రామనామ స్మరణతో భక్తులు తన్మయత్వం పొంది తరించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం తో పాటు, కమటంగూడం, సాది వెల్లి,గౌరాయపల్లి ధర్మారెడ్డి గూడెం,చిన్న గౌరాయపల్లి,కాచారం గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు వివిధ గ్రామాలనుంచి వచ్చేసిన భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కనపర్తిలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**వీణవంక, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వీణవంక మండలం కనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెజార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు అల్లంపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నూతన కమిటీని ఏర్పాటు చేశారు.నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా అల్లంపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పులి మధునయ్య, పంజాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా అనుమండ్ల గోపాల్ రెడ్డి, కార్యదర్శిగా పర్లపల్లి వెంకటస్వామి, కోశాధికారిగా ఎల్కపల్లి ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా ముంజ ప్రవీణ్, రామంచ పూర్ణచందర్, మడ్డి తిరుపతి, ముత్యాల హుస్సేన్, అల్లంపు రెడ్డి సమ్మిరెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, పర్లపల్లి రమేష్, డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, పల్లెర్ల కిరణ్, పత్తి సమ్మిరెడ్డి, బోళ్ళు సదానందం, కొమురెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన యువ నాయకుడు ఆఫ్రిద్‌కు పరామర్శించిన వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి



**ఎల్లారెడ్డి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గోపాల్‌పేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని వెల్నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువ నాయకుడు ఆఫ్రిద్‌ను ఎల్లారెడ్డి సీనియర్ నాయకుడు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆఫ్రిద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

### త్రివర్ణ పతాకాల పంపిణీ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...

**నిజామాబాద్ ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని బస్ స్టాండ్ వద్ద త్రివర్ణ పతకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తితో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి సంవత్సరం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కేవలం స్వాతంత్ర దినోత్సవం ఒక్కరోజు జెండా ఎగురవేయడమే కాకుండా ఇంటిపై నిత్యం రెపరెపలాడాలన్నారు. అలాగే ఈ నెల 14న జరిగే



తిరంగా ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీ నారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ట్రేడ్ యూనియన్ జిల్లా ఇంచార్జిగా కొమ్ము రాజేష్

**మందమర్రి ఆగస్టు 10 (తెలంగాణ వాణి )**



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం ట్రేడ్ యూనియన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్‌గా 'వాస్తవ గమ్యం' ఎడిటర్ మందమర్రి కి చెందిన కొమ్ము రాజేష్ నియమితులయ్యారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చీకట్ల శ్రీనివాస్, జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డిల ఆదేశాల మేరకు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి బాధ్యతలను పర్యవేక్షిస్తూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, డాక్టర్ కానుగంటి రాజులు ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కొమ్ము రాజేష్ నియామకం పట్ల జర్నలిస్ట్ సంక్షేమ సంఘం నాయకులు, ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేస్తూనే, కార్మిక,శ్రామిక వర్గాల సంక్షేమం కోసం కొమ్ము రాజేష్ ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జె.ఎస్.ఎస్. ట్రేడ్ యూనియన్ మరింత బలోపేతం అవుతుందని, జర్నలిస్టులు, కార్మికుల సమస్యల పరిష్కారంలో యూనియన్ నిరంతరం ముందుంటుందని ఆకాంక్షించారు. "నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన సంఘ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి మరియు శుభాకాంక్షలు తెలిపిన ప్రతినిధులకు కొమ్ము రాజేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# ఖిల్లా రామాలయంలో కన్నుల పండుగగా సీతారామ కళ్యాణం

### ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామూహిక కళ్యాణ మహోత్సవములో పాల్గొన్న 60 జంటలు

**నిజామాబాద్ ఆగష్టు 10( తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లా కేంద్రంలోని ఖిల్లా రామాలయంలో సీతారాముల కళ్యాణం సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో 60 జంటలు సీతారామ సామూహిక కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యుడు తాటి వీరేశం గుప్తా మాట్లాడుతూ పునర్వసు నక్షత్రం సందర్భంగా ప్రతినెల కళ్యాణోత్సవములు నిర్వహిస్తున్నామని ఈనెల 60 జంటలతో కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు కళ్యాణోత్సవంలో పాల్గొన్న జంటలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య దంపతులు కళ్యాణమహోత్సవంలో పాల్గొని ప్రత్యేక



పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా ఆలయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గురు ప్రసాద్, కోశాధికారి పెండ్యాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు ముక్క దేవేందర్ గుప్తా, కొండ వీరశేఖర్ గుప్తా, కార్పొరేటర్ సత్యపాల్ దంపతులు, కొండదేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్, ఆగస్టు 10 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ సీళ్లను, పోలీసు బందోబస్తును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.

# 1990 బ్యాచ్ హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా పదోన్నతి



**నిర్మల్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న 1990 బ్యాచ్‌కు చెందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి లభించింది.పదోన్నతి పొందిన వారిలో మామడ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెచ్‌సీ 1285 ఎస్.ఎస్. చంద్రప్రకాష్, నిర్మల్ రూరల్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెచ్‌సీ 547 ఎస్. చంద్రశేఖర్, సోన్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన హెచ్‌సీ 448 ఏ. సాయన్న ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించారు. నూతన హోదాలో మరింత బాధ్యత, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు భైంసా ఏ ఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్ పాల్గొని పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించారు.

## పొంగుతున్న డ్రైనేజీ పట్టించుకునే వారేరి



**నిర్మల్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ పట్టణం లోని స్థానిక తిరుమల హోటల్ ముందు పాత హైవే నంబర్ 7 రోడ్డు చెరువును తలపిస్తుంది.మొత్తం డ్రైనేజీ నీరు రోడ్డు పై పారుతూ ప్రయాణికులకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. వేగంగా వాహనాలు వెళ్తూ ఉంటే ఆ నీరు పాదాచారులపై చిమ్ముతుంది. డ్రైనేజీ నీరు పైన పడుతుంటే అసహ్యం వేస్తుంది. కావునా మున్సిపల్ అధికారులు స్పందించి మురికి కాలువలు తీయించి ఇక ముందు అలా కాకుండా చూడాలని స్థానికులుకోరుతు న్నారు.

## కనపర్తిలో నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**వీణవంక, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వీణవంక మండలం కనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మెజార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు అల్లంపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నూతన కమిటీని ఏర్పాటు చేశారు.నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా అల్లంపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా పులి మధునయ్య, పంజాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా అనుమండ్ల గోపాల్ రెడ్డి, కార్యదర్శిగా పర్లపల్లి వెంకటస్వామి, కోశాధికారిగా ఎల్కపల్లి ప్రశాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా ముంజ ప్రవీణ్, రామంచ పూర్ణచందర్, మడ్డి తిరుపతి, ముత్యాల హుస్సేన్, అల్లంపు రెడ్డి సమ్మిరెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు



సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, పర్లపల్లి రమేష్, డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, పల్లెర్ల కిరణ్, పత్తి సమ్మిరెడ్డి, బోళ్ళు సదానందం, కొమురెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూల్లూరి మధునమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం



**జమ్మికుంట, ఆగస్టు 10,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**
వెంకటేశ్వర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పూల్లూరి మధునమ్మ మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ పోల్సాని వినోద నారాయణరావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, అండగా నిలిచారు. సర్పంచ్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి గ్రామపంచాయతీ తరపున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోయిని అనిల్, బండారి ప్రశాంత్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆగస్టు 27న 'శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి మహాత్యం' షూటింగ్ ప్రారంభం



**రాజాపేట, ఆగస్టు 10 (తెలంగాణ వాణి విలేకరి):**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం రేణిగుంట సరిహద్దులోని సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో 'శ్రీ గిరి సంకల్ప సిద్ధి శ్రీ వేంకటేశ్వర స్వామి మహాత్యం' సినిమా షూటింగ్ ఆగస్టు 27న ప్రారంభం కానుంది. భారీ తారాగణంతో తొలి పాటను చిత్రీకరించి రెగ్యులర్ షూటింగ్‌కు శ్రీకారం చుట్టనున్నట్లు చిత్రబృందం తెలిపింది. భక్తి, ఆధ్యాత్మికత, ధర్మం, కర్మ సిద్ధాంతం, భావోద్వేగం, వినోదం, ఉత్కంఠతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి పెద్ది కె. ఈశ్వర్ దర్శకత్వం వహిస్తుండగా, ఉమా హర్నాథ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కథ, మాటలు, రచన రవీందర్ అల్వాల్, సంగీతం కిషన్ ఖవాడియ అందిస్తున్నారు. మాస్టర్ అకుల్ పరిచయం కానున్న ఈ చిత్రంపై భక్తుల్లో ఆసక్తి నెలకొంది. ఈ పాట చిత్రీకరణ దేవాలయ ఆవరణలోనే జరుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ సభ్యులు ఎల్లారెడ్డి బద్రీనాథ్ నాగిరెడ్డి రాఘవేందర్ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## బోయిని రామస్వామి, సుంకరి సరిత కుటుంబాలకు మహాదేవుని శ్రీనివాస్ పరామర్శ



**సిద్దిపేట, ఆగస్టు (తెలంగాణ వాణి ప్రతినిధి):**
చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన బోయిని రాజు తండ్రి బోయిని రామస్వామి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు సుంకరి సరిత మృతిచెందిన విషయం తెలుసుకున్న కొమురవెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ వారి కుటుంబాలను పరామర్శించారు. రామస్వామి కుటుంబ సభ్యులను, అనంతరం సుంకరి సరిత భర్త, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్‌ను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమాల్లో చేర్యాల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, చేర్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ నల్లపోచమ్మ గుడి చైర్మన్ గూడెం మహేష్, చింతల రమేష్, కొరివి మధు తదితరులు పాల్గొన్నారు

## తెల్లాపూర్‌లో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**తెల్లాపూర్ ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తెల్లాపూర్ డివిజన్ పరిధిలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం బీజేపీ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ రాజు, మాణిక్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, కృష్ణ యాదవ్, రవి కుమార్, నరసింహ, సూభాన్ రెడ్డి, రాజి రెడ్డి, రాము, ప్రవీణ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశ సమైక్యత, జాతీయ భావాన్ని చాటాలని నాయకులు పిలుపునిచ్చారు

## ఆటో బోల్తా.. మహిళ మృతి

మెండోరా : ప్రయాణికులతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం బుస్సాపూర్––మెండోరా రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ముప్కాల్ నుంచి సావెల్ వైపు ప్రయాణికులతో వెళ్తున్న ఆటో బుస్సాపూర్––మెండోరా మధ్యలో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కోడిచర్ల గ్రామానికి చెందిన వేల్పూర్ దెవాయి అనే మహిళ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అజాగ్రత్తగా ఆటో నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు మెండోరా ఎస్సై సుహాసిని తెలిపారు.

# అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, మాదిరి పృథ్వి రాజ్
- పటాన్ చెరు లో ఘనంగా బోనాల పండుగ.

**పటాన్ చెరు, ఆగస్టు 10, (తెలంగాణ వాణి):**
ఆషాఢ మాసం బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం పటాన్ చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో గల అమ్మవారి దేవాలయాలు, గ్రామ దేవతల ఆలయాలను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారు ఆకాంక్షించారు.ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా



కొనసాగుతున్న ఈ ఆధ్యాత్మిక వేడుకలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల నిర్వాహకులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. పండుగ సందర్భంగా కాలనీల్లో ఆధ్యాత్మిక సందడి



నెలకొంది. ఈ కార్య క్రమంలోఎం డి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి పృథ్వి రాజ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఎట్టయ్య, తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటెలిజెంట్ ఐఓటీ నెట్ వర్క్ ఆప్టిమైజేషన్ పై పరిశోధనకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు, ఆగస్టు 10, (తెలంగాణ వాణి):**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి యన్నం భరత్ భూషణ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఐఓటీ నెట్ వర్కులలో ఉమ్మడి వనరుల కేటాయింపు, రద్దీ-అవగాహన రౌటింగ్ కోసం హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ వ్యూహాలు: మెటాహ్యూరిస్టిక్, క్వాంటం-ఆధారిత ఫ్రేమ్ వర్కుల పై ఒక సమగ్ర అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.అపర్ణ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, భారీ-స్థాయి ఐఓటీ వాతావరణాలలో శక్తి సామర్థ్యం, వనరుల కేటాయింపు, కంజెషన్-అవేర్ రౌటింగ్, నెట్ వర్కు పనితీరును మెరుగుపరచడానికి వినూత్న హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ నమూనాలను అందిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, స్కేలబిలిటీని మెరుగుపరచడానికి, కమ్యూనికేషన్ ఆలస్యాన్ని తగ్గించడానికి, వనరుల నిర్వహణను ఆప్టిమైజ్ చేయడానికి, అధునాతన జీవ-ప్రేరిత మెటాహ్యూరిస్టిక్ అల్గారిథమ్, క్రాస్-లేయర్ ఆప్టిమైజేషన్, ఇంటెలిజెంట్ ఎడ్జ్-ఫాగ్-క్లౌడ్ కంప్యూటింగ్ ఫ్రేమ్ వర్కులను ఏకీకృతం చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతమున్న ఐఓటీ ప్రోటోకాల్ లతో పోలిస్తే, శక్తి సామర్థ్యం, లేటెన్సీ, త్రూపుట్, రూటింగ్ స్థిరత్వం, నెట్ వర్కు జీవితకాలంలో గణనీయమైన మెరుగుదల ఉందని సిమ్యులేషన్ ఫలితాలు నిరూపించాయన్నారు. ఈ పరిశోధన ఫలితాలకు స్మార్ట్ సిటీలు, ఆరోగ్య సంరక్షణ, పారిశ్రామిక ఐఓటీ, ప్రెసిషన్ అగ్రికల్చర్, పర్యావరణ పర్యవేక్షణ, ఇంటెలిజెంట్ ట్రాన్స్ పోర్టేషన్ సిస్టములలో విస్తృతమైన అనువర్తనాలు ఉన్నాయని తెలిపారు. ఇవి తదుపరి తరం ఐఓటీ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్త పరిచారు. డాక్టర్ భరత్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కార్యకర్తల త్యాగనిరతితోనే బహుజన రాజ్యాధికారం సాధ్యం

**బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం**

**అదిలాబాద్ ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**
బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తల త్యాగనిరతితోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జి అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. అదిలాబాద్ జిల్లా అద్యక్షులు రత్నపురం రమేష్ అద్యక్షతన జరిగిన జిల్లా సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీలను సమీక్షించారు. ముందుగా బహుజన పితామహులైన మహాత్మా జ్యోతిబా ఫూలే, బాబాసాహేబ్ అంబేడ్కర్, మాన్యవర్ కాన్షీరాం చిత్రపటాలకు పూలతో నివాళులు అర్పించి అనంతరం కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. బహుజన పితామహులైన మహాత్మా జ్యోతిబా ఫూలే సావిత్రీబాయి ఫూలే త్యాగం , చత్రపతి సాహూజీ మహరాజ్ , బాబాసాహేబ్ అంబేడ్కర్ త్యాగం వల్ల ఈ బహుజన ఉద్యమం నిలబడి ముందుకు సాగిందని ఆ తదనంతర కాలం లో మాన్యవర్ కాన్షీరాం గారి త్యాగం వల్ల బహుజన ఉద్యమం ఫలితాల వైపు సాగిందని మహానాయకులు ఆలోచించిన రాజ్యాధికారం



సాధ్యమైందని , ఆ తరువాత బహుజన్ సమాజ్ పార్టీ అదినాయకురాలు బెహన్ జీ గారి త్యాగం వల్ల మాత్రమే ఈ ఉద్యమం నిలబడిందని అన్నారు. మనం కూడ ఈ త్యాగాలతో కూడిన నాయకత్వం ను స్పూర్తిగా తీసుకొని బెహన్ జీ నాయకత్వంలో మనం త్యాగం నిజాయితీ నిబద్ధతతో కూడిన పని విధానం ద్వారా ప్రజలను రాజకీయ చైతన్యవంతం చేసి తద్వారా అమ్ముడు పోనీ సమాజం గా మార్చి సామ్రాట్ అశోకుడి కాలం నాటి సమతా సమాజంను తీసుకువస్తమని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజలను మతం పేరుతో కులం పేరుతో విడదీసి ప్రజలను మభ్యపెట్టి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బహుజనుల ఐక్యత , బహుజన కులాల్లో అమ్ముడు పోని స్వభావం ద్వార మాత్రమే బహుజనులకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని అన్నారు. అందుకోసం మనం బెహన్ జీ గారి నాయకత్వంలో పార్టీ ని బూత్ కమిటీ వరకు నిర్మించాలని అన్నారు. పార్టీ అంతర్గత నిర్మాణాలే ఉద్యమానికి పట్టుకొమ్మలని , బహుజన ఉద్యమం ద్వారా మాత్రమే ప్రజలు రాజకీయ చైతన్యం పొందుతారని ఆ చైతన్యం ద్వారా మాత్రమే అమ్ముడు పోని సమాజం ఆ సమాజ నిర్మాణం ద్వారనే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ కల్లెపెల్లి రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు సంపంగి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కామెరే పోచెట్టి, అదిలాబాద్ అసెంబ్లీ అద్యక్షులు శ్రీహరి , బోథ్ అసెంబ్లీ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం అధ్యక్షులు

**నాగార్జునసాగర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిది)**
తెలంగాణ ప్రభుత్వం నాగా ర్జునసాగర్ డ్యామ్ వద్ద నిర్వహించిన వరుణ యాగానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సంద ర్భంగా తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అన్నావజ్జల ప్రసాద్ శర్మ ముఖ్యమంత్రిని కలిసి అర్చకుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో ముఖ్యమంత్రికి అందించిన వినతిపత్రంలో ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పే స్కేల్ అమలు చేయాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో సంవత్సరాలుగా ధూప దీప నైవేద్య అర్చకులు సేవలు అందిస్తున్నారని, అయితే గ్రామాల్లోని వర్గ విభేదాల కారణంగా పలువురు అర్చకులు అవమానాలు, బెదిరింపులు ఎదుర్కొంటున్నారని సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్చకుల



సమస్యలను పరిష్కరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసేందుకు సహకరించిన అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, అర్చక జేఏసీ కన్వీనర్ పరాంకుశం రవీంద్రాచార్యులులకు ధూప దీప నైవేద్య అర్చక సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేగ్గళం సంతోష్ శాస్త్రి, కోశాధికారి గాండ్ల రవికుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ టి. వెంకటాద్రి స్వామి,ఫౌండర్ ట్రస్టీ సభ్యులు మునగలేటి రమేష్ శర్మ, ఓరుగంటి మాధవాచార్యులు, జంగం మహేష్,శ్రీరంగం గోపికృష్ణమాచార్యులు, మరింగంటి భార్గవాచార్యులు,వి. శ్రీనివాసమూర్తి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ధూప దీప నైవేద్య అర్చక కుటుంబాల తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,కమిషనర్ హనుమంత రావులకు సంఘం ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్‌పై దాడి

### పరామర్శించిన మాజీ మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి ప్రతినిది)**
కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కిసాన్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శ్రీకాంత్‌పై జరిగిన దాడి తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీకాంత్‌ను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి,ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడారు.

**దాడుల సంస్కృతిని తెచ్చింది బీజేపీనే : గంగుల కమలాకర్**

మేయర్ పీఠం ఇస్తే దాడులా? కరీంనగర్ ప్రజలు బీజేపీకి మేయర్ పదవిని కట్టబెడితే,వారు నగరంలో 'దాడుల సంస్కృతి'కి తెరలేపారని గంగుల కమలాకర్ మండిపడ్డారు.
గతంలో బీఆర్ఎస్ రెండు పర్యాయాలు మేయర్ పీఠం అధిరోహించినా, అలాగే కాంగ్రెస్ హయాంలోనూ కరీంనగర్‌లో ఎప్పుడూ ఇలాంటి దాడులు జరగలేదని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన సుపరిపాలన అందించా మని గుర్తుచేశారు.

**కక్షసాధింపు చర్యలు**

బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలలో తిరుగుతున్నాడనే అక్కసుతోనే బీజేపీ కార్పొరేటర్ సోమిడి వేణు తన అనుచరులతో కలిసి రోడ్డుపై శ్రీకాంత్‌పై ఇనుప రాడ్లతో పాశవికంగా దాడి చేశారని ఆరోపించారు. శ్రీకాంత్ చనిపోయాడని భావించి వారు అక్కడి నుంచి పరారయ్యారని తెలిపారు.

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ప్రశ్నలు - పోలీసుల తీరుపై ప్రశంసలు.**

కరీంనగర్ ప్రజలకు ఏం సంకేతాలు ఇస్తున్నారు? కేంద్ర మంత్రి



బండి సంజయ్‌కు పార్టీలో ఏం జరుగుతుందో అర్థమవు తుందా?"అని గంగుల ప్రశ్నించారు.? గతంలో తన కార్యాలయంపై దాడి జరిగినప్పుడే హోం మంత్రి హోదాలో ఉన్నవారు స్పందించి చర్యలు తీసుకుని ఉంటే, నేడు ఇలాంటి దాడులు పునరావృతం కాకపోయేవన్నారు.? కిసాన్ నగర్‌లో తాము రోడ్లు వేయిస్తే, బీజేపీ నాయకులు రాడ్లతో ప్రజలపై దాడులు చేస్తున్నారని విమర్శించారు. గెలిచి మూడు నెలలు కూడా కాకముందే దాడులకు తెరలేపారని ధ్వజమెత్తారు.

**పోలీసుల పనితీరు అభినందనీయం**

పోలీసులు తక్షణమే స్పందించి చర్యలు తీసు కోవడం అభినంద నీయ మని పేర్కొన్నారు.రౌడీ షీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఏ పార్టీ వారైనా సరే చట్టం ముందు శిక్షించాల్సిందేనని స్పష్టం చేశారు.

**అభివృద్ధి వర్సెస్ విధ్వంసం**

కేసీఆర్ ప్రభుత్వ హయాం లో కరీంనగర్‌ను రూ.1,650 కోట్లతో అత్యద్భుతంగా, సురక్షితమైన స్మార్ట్ సిటీ'గా తీర్చిదిద్దామని తెలిపారు. ?కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ నగరానికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తారను కుంటే,కేవలం దాడుల సంస్కృతిని ప్రోత్సహిస్తు న్నారని విమర్శించారు. కరీంనగర్ ఎప్పుడూ శాంతియుతంగా సేఫ్ సిటీగా ఉండాలని ఆకాం క్షించారు.

**బీఆర్ఎస్ శ్రేణులకు పూర్తి భరోసా**

బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తన కార్యకర్తలకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యకర్తలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ త్వరలోనే కరీంనగర్‌కు రానున్నట్లు తెలిపారు.?రెండేళ్లలో ఈ ప్రభుత్వం తొలగిపోతుంది, ప్రతి ఒక్కరి లెక్కలు తేలుస్తాము. మేము కూడా ప్రతిదాడులు చేయము కానీ చట్టం ముందే దోషులను నిలబెడతాము"అని హెచ్చరించారు.?ఈ ఘటనపై కేంద్ర మంత్రి స్పందించి, హింసకు పాల్పడిన వారిని పార్టీ నుండి సస్పెండ్ చేసి తమ నిజాయితీని నిరూ పించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గంగుల తో పాటు బిఆర్ఎస్ కార్పొరేటర్లు నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# 12న ఇరుముడి ట్రైలర్ విడుదలకు సన్నాహాలు

మాస్ మహారాజా రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఇరుముడి' ట్రైలర్‌ను ఆగస్టు 12న విడుదల చేయనున్నారు. భీమవరంలోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 'నిన్ను కోరి', 'టక్ జగదీష్' వంటి చిత్రాలతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న శివ నిర్వాణ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. ఇప్పటివరకు సినిమాకు సంబంధించి విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్, ఇతర ప్రచార చిత్రాలు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్‌ను అందుకున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథాంశానికి భక్తి అంశాలను జోడించి సినిమాను రూపొందిస్తున్నట్లు తెలుస్తుండటంతో 'ఇరుముడి'పై అంచనాలు మరింత పెరిగాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు అభిమానులు, సినీ ప్రేక్షకులు భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే 'ఇరుముడి' నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను తీసుకొచ్చింది. దీంతో ట్రైలర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కుటుంబ భావోద్వేగాలు, భక్తి అంశాలతో పాటు రవితేజకు సంబంధించిన మాస్ ఎలివేషన్స్‌ను ట్రైలర్‌లో ఎలా చూపించారనేది ఆసక్తికరంగా మారింది. ట్రైలర్ కూడా ప్రేక్షకులను మెప్పిస్తే సినిమా విడుదలకు ముందే హైప్ మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా రవితేజను శివ నిర్వాణ ఏ తరహా పాత్రలో చూపించారనే విషయం ట్రైలర్ ద్వారా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ సినిమాలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తున్నారు. రవితేజ కుమార్తె పాత్రలో బేబీ నక్షత్ర కనిపించనుంది. కుటుంబ బంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఉన్న కథలో ఈ తండ్రీకూతుళ్ల బంధం కీలకంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. మాస్ మహారాజా ఇమేజ్‌కు భిన్నంగా కుటుంబ భావోద్వేగాలను, భక్తి అంశాలను కలగలిపి శివ నిర్వాణ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. దీంతో 'ఇరుముడి' రవితేజ కెరీర్‌లో మరో విభిన్నమైన సినిమాగా నిలుస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. కాగా 'ఇరుముడి' ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# రామాయణ తొలుత విదేశాల్లో విడుదల




రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి నవంబర్ 8 రోజే విడుదల చేస్తాం అని చెప్పారు. దిగ్గజ దర్శకుడు నితీశ్ తివారీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ బ్జడెట్ దృశ్యకావ్యంలో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణాసురుడిగా యష్, హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవి దూబే నటిస్తున్నారు. ఆస్కార్ విజేతలు ఏ.ఆర్. రెహమాన్, హన్స్ జిమ్మర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇండియాలో ధర్మ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, ఓవర్సీస్ హక్కులను సోనీ పిక్చర్స్ దక్కించుకుంది. సంగీత హక్కులను టీ-సిరీస్ రూ. 75 కోట్లకు సొంతం చేసుకున్నట్లు సమాచారం.

# త్రివిక్రమ్‌తో మా బంధం బలమైనది

## సూర్యదేవర నాగవంశీ వెల్లడి

ఒక బ్యానర్‌లో పనిచేసే వ్యక్తుల మధ్య మంచి అనుబంధం ఏర్పడితే.. అదే బంధం కొనసాగుతుందని, దానికి ప్రత్యేకమైన అగ్రిమెంట్లు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నాగవంశీ.. నిర్మాతల కాంపౌండ్స్, దర్శకుడు త్రివిక్రమ్‌తో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో వారి కుటుంబానికి ఉన్న అనుబంధం గురించి నాగవంశీ మాట్లాడుతూ.. తన బాబాయి (చిన్నబాబు) ఇండస్ట్రీలోకి రావాలని అనుకున్న సమయంలో తొలి సినిమాను త్రివిక్రమ్ దర్శకత్వంలోనే చేయాలని కోరుకున్నారని తెలిపారు. త్రివిక్రమ్ పనితీరు, సినిమాలపై ఆయనకు ఉన్న అభిమానం కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఆ సమయంలో 'జులాయి' సినిమా ప్రారంభమైనప్పటి నుంచి త్రివిక్రమ్‌తో తమ అనుబంధం మరింత బలపడిందని నాగవంశీ పేర్కొన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' అనే బ్యానర్ పేరును కూడా త్రివిక్రమే సూచించారని, ఆ బ్యానర్ లోగోను సైతం ఆయనే డిజైన్ చేశారని వెల్లడించారు. 'అప్పటి నుంచి ఇప్పటివరకు త్రివిక్రమ్ బయట బ్యానర్‌లో సినిమా చేయలేదు. దీనికి ఎలాంటి అగ్రిమెంట్లు లేవు. మా మధ్య ఉన్న రిలేషన్‌షిప్ అలాంటిది. ఒక ఫ్యామిలీలా అయిపోయాం' అని నాగవంశీ చెప్పుకొచ్చారు. త్రివిక్రమ్ తమ బ్యానర్‌తోనే వరుసగా సినిమాలు చేస్తూ ప్రయాణం కొనసాగిస్తున్న నేపథ్యంలో.. తమ వైపు నుంచి కూడా ఆయనకు ఎక్స్‌క్లూజివిటీ ఇవ్వడం సహజమేనని నాగవంశీ అన్నారు. 'హారిక అండ్ హాసిని క్రియేషన్స్' బ్యానర్‌ను ప్రధానంగా త్రివిక్రమ్ సినిమాల కోసం కొనసాగిస్తున్నట్లు వివరించారు. అయితే త్రివిక్రమ్‌కు ఆ బ్యానర్‌లో వాటా ఉందనే ప్రచారంపై కూడా నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్‌లో త్రివిక్రమ్‌కు ఎలాంటి షేర్ లేదని, ఆయనకు రెమ్యునరేషన్ మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. ఆయనకు సంబంధించిన షేర్ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో ఉంటుందని తెలిపారు. అలాగే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌కు సంబంధించిన ప్రాజెక్టుల్లో త్రివిక్రమ్ కీలకంగా భాగస్వామ్యం అవుతున్నారని, స్క్రిప్టులు, ఇతర సినిమా విషయాల్లో ఆయన సలహాలు కూడా తీసుకుంటామని నాగవంశీ వెల్లడించారు. త్రివిక్రమ్‌తో తమ బంధం కేవలం సినిమాలకు సంబంధించినది మాత్రమే కాదని.. సంవత్సరాలుగా కొనసాగుతున్న అనుబంధమే తమ ప్రయాణానికి కారణమని నాగవంశీ చెప్పుకొచ్చారు.



# 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో ది ఒడిస్సీ



హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన తాజా విజువల్ వండర్ 'ది ఒడిస్సీ' బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. థియేటర్లలో విడుదలైన మూడు వారాల్లోనే ఈ ఫాంటసీ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా 1 బిలియన్ కలెక్షన్ల క్లబ్‌లో (దాదాపు రూ. 9,500 కోట్లకు పైగా) అడుగుపెట్టింది క్రిస్టోఫర్ నోలన్ కెరీర్‌లో 1 బిలియన్ మార్కును అందుకున్న మూడో చిత్రంగా 'ది ఒడిస్సీ' నిలిచింది. అంతకుముందు ఆయన దర్శకత్వం వహించిన 'ది డార్క్ నైట్' (1.008 బిలియన్), 'ది డార్క్ నైట్ రైజెస్' (1.08 బిలియన్) ఈ ఘనత సాధించాయి. గతేడాది వచ్చిన 'ఓపెన్‌హైమర్' ఈ మార్కుకు కాస్త దూరంలో ఆగిపోయింది. కాగా, ఈ వీకెండ్ ముగిసేసరికి 'ది ఒడిస్సీ' నోలన్ కెరీర్‌లోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలవడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్క ఐమాక్స్ స్క్రీన్ల నుంచే ఏకంగా 257 మిలియన్ డాలర్ల వసూళ్లు (దాదాపు రూ. 2,445 కోట్లు) రావడం విశేషం. త్వరలోనే ఐమాక్స్ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగానూ ఇది నిలవనుంది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అయిన చైనాలో ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. చైనా వ్యాప్తంగా దాదాపు 800 ఐమాక్స్ స్క్రీన్లతో పాటు వేలాది సాధారణ స్క్రీన్లలో అత్యంత భారీ స్థాయిలో విడుదల చేయడానికి మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. దీంతో ఈ సినిమా మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.

# కొరియన్ కనకరాజుతో హిట్ కొట్టిన వరుణ్ తేజ్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌కు గత కొంతకాలంగా హిట్ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కొరియన్ కనకరాజు' వరుణ్ తేజ్‌కు భారీ ఊరటనిచ్చేలా బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ హారర్ కామెడీ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితిక నాయక్ హీరోయిన్‌గా నటించింది. సత్య కీలక పాత్రలో కనిపించారు. విడుదలకు ముందు నుంచే మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. తాజా సమాచారం ప్రకారం 'కొరియన్ కనకరాజు' ప్రీమియర్స్, తొలి రోజు కలిపి రూ. 10.2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. హారర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కిన సినిమాకు ఇది మంచి ఓపెనింగ్‌గా చెప్పొచ్చు. అంతేకాదు.. వరుణ్ తేజ్ కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ ఓపెనర్గా నిలిచినట్లు మేకర్స్ వెల్లడించారు. గతంలో వరుణ్ తేజ్‌కు అత్యధిక ఓపెనింగ్ అందించిన 'గద్దలకొండ గణేష్' సినిమాను 'కొరియన్ కనకరాజు' అధిగమించింది. దీంతో చాలా కాలం తర్వాత వరుణ్ తేజ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. దేశీయ మార్కెట్‌తో పాటు ఓవర్సీస్‌లోనూ సినిమా మంచి ఆరంభాన్ని అందుకుంది. ముఖ్యంగా అమెరికాలో ఇప్పటివరకు 1.75 లక్షల డాలర్ల గ్రాస్ సాధించినట్లు సమాచారం. సినిమా థియేట్రికల్ రైట్స్‌కు అనుగుణంగా చూస్తే ఇదే ట్రెండ్‌ను కొనసాగిస్తే బ్రేక్ ఈవెన్ దిశగా వెళ్లే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా 'కొరియన్ కనకరాజు' మంచి జోరు చూపించింది. బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్‌లలో కలిపి 2.5 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు చిత్ర బృందం వెల్లడించింది. తొలి రోజు వసూళ్లతో పాటు సినిమాకు వస్తున్న మౌత్ టాక్ కూడా పాజిటివ్‌గా ఉండటం మేకర్స్‌కు మరింత కలిసొచ్చే అంశంగా మారింది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com